విశాలాంధ్ర

తిరుపతి జిల్లా

చిత్తూరు జిల్లా

గురువారం 30 అక్టోబరు 2025 8 పేజీలు

యుద్ధ ప్రాతిపదికన నష్టపరిహార చర్యలు

- పునరావాస కేంద్రాల్లో బాధితులకు నిత్యవసర సరుకులు అందేలా చూడాలి
- అధికారులకు కలెక్టర్ ఆదేశం

విశాలాంధ్ర - తిరుపతి కలెక్టరేట్: తిరుపతి జిల్లాలో తుఫాన్ నష్టపరిహార గణన చర్యలను యుద్ధ ప్రాతిపదికన చేపట్టాలని జిల్లా కలెక్టర్ డా.ఎస్. వెంకటేశ్వర్ ఆదేశించారు. బుధవారం కలెక్టరేట్‌లోని మినీ సమావేశ మందిరంలో ఆర్‌డీఓలు, మున్సిపల్ కమిషనర్లు, తహసీల్దార్లు, లైన్ శాఖల అధికారులు పాల్గొన్న వీడియో కాన్ఫరెన్స్‌లో ఆయన మాట్లాడారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. ఇతర తుఫాన్ ప్రభావిత జిల్లాలతో పోలిస్తే తిరుపతిలో ప్రభావం తక్కువగా ఉన్నప్పటికీ, నష్టపరిహార చర్యల్లో ఎలాంటి నిర్లక్ష్యం ఉండకూడదన్నారు. తుఫాన్ కారణంగా చెత్త, బురద పేరుకున్న ప్రాంతాల్లో వెంటనే శానిటేషన్ పనులు చేపట్టాలని సూచించారు. వాటర్‌ట్యాంకులు శుభ్రపరచి క్లోరినేషన్ చేయాలని, అవసరమైతే మొబైల్ వాటర్‌ట్యాంకుల ద్వారా తాగునీరు అందించాలని తెలిపారు. ప్రతి ప్రభావిత ప్రాంతంలో వైద్యశిబిరాలు ఏర్పాటు చేసి మందులు అందుబాటులో ఉంచాలని ఆదేశించారు.

2లో

ముంచెత్తిన మొంథా

- జిల్లాలో తుఫాన్‌తో 100 ఎకరాల్లో పంట నష్టం
- 50 చెరువుల దెబ్బతిన్నాయి
- అధికారులు సమన్వయంతో పనిచేశారు
- కలెక్టర్ సుమిత్ కుమార్

జిల్లాలో తుఫాన్ కారణంగా 100 ఎకరాల్లో పంట నష్టం జరిగినట్లు జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ తెలిపారు. బుధవారం కలెక్టర్ విలేకరులతో మాట్లాడుతూ తుఫాన్ కారణంగా జిల్లాలో ఎక్కడ ప్రాణ నష్టం ఆస్తి నష్టం జరగకూడదన్న ఉద్దేశంతో ముందస్తు చర్యలు తీసుకోవడం జరిగిందని, అలాగే అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేశారని చెప్పారు. దీంతో జిల్లాలో ఎక్కువగా ఆస్తి నష్టం జరగకుండా నియంత్రించడం జరిగిందన్నారు.

విశాలాంధ్ర -చిత్తూరు: జిల్లా వ్యాప్తంగా 55 చెరువులు దెబ్బతిన్నట్లు ప్రాథమికంగా గుర్తించామన్నారు. పది పూరి గుడిసెలు దెబ్బతిన్నాయ ఇందులో బాధితులకు కొంతవరకు నష్ట పరిహారం చెల్లించినట్లు వివరించారు. జిల్లా వ్యాప్తంగా 25 చోట్ల రోడ్లు వర్షం కారణంగా దెబ్బతిన్నాయని వీటి మరమ్మత్తు కోసం ప్రతిపాదనలు సిద్ధం చేయడం జరిగిందన్నారు. అలాగే అప్రోచ్ రోడ్లు కల్వర్టుల రిపేర్ల కోసం కోటి రూపాయల అంచనాలతో ప్రతిపాదనలు సిద్ధం చేయడం జరిగిం దన్నారు. ఈ తుఫాన్ కారణంగా కురిసిన వర్షాలతో జిల్లాలో భూగర్భ జలాల శాతం గణనీయంగా పెరిగినట్లు తెలిపారు. తుఫాన్ నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం ముందస్తు అవసరాల దృష్ట్యా జిల్లాకు రెండు కోట్ల రూపాయలు కేటాయించి నట్లు చెప్పారు. వర్షం కారణంగా చిత్తూరు రూరల్ మండలంలో ఒకరు పిడుగుపాటు గురై

2లో

భవన నిర్మాణ కార్మికుల సమస్యల పరిష్కారానికై..

డిప్యూటీ సీఎం కార్యాలయముట్టడికి సిద్ధం కండి

- ఆంధ్రప్రదేశ్ బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పడాల రమణ పిలుపు

విశాలాంధ్ర - చిత్తూరు: భవన నిర్మాణ కార్మికుల సమ స్యల పరిష్కారం కోసం ఉప ముఖ్యమంత్రి కార్యాలయ ముట్టడికి కార్మికుల సిద్ధం కావాలని ఆంధ్రప్రదేశ్ బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ ప్రధాన కార్యదర్శి పడాల రమణ పిలుపునిచ్చారు. బుధవారం చిత్తూర్ ఏఐటీయూసీ కార్యాలయంలో భవన నిర్మాణ కార్మిక సంఘము భవననిర్మాణ కార్మికుల సమావేశం శ్రీనివాసులు అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఏపీ భవన నిర్మాణ కార్మిక సంఘం ఏఐటీయూసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి

2లో

గజవాహనంపై అభయమిచ్చిన సిరులతల్లి

విశాలాంధ్ర - తిరుపతి కలెక్టరేట్: తిరుచానూరు శ్రీ పద్మావతి అమ్మవారి జన్మ నక్షత్రమైన ఉత్తరాషాఢ నక్షత్రం సందర్భంగా బుధవారం సాయంత్రం అమ్మవారు గజవాహనంపై విహరిస్తూ భక్తులకు అభయమిచ్చారు. ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు, అమ్మవారికి నిత్యకైంకర్యాలు ఘనంగా నిర్వహించారు. ఉదయం సుప్రభాతంతో అమ్మవారిని మేల్కొలిపి, అభిషేకం, అలంకారం తదితర సేవలు ఘనంగా నిర్వహించారు. సాయంత్రం అమ్మవారిని సర్వాంగ సుందరంగా అలంకరించి, అమ్మవారిని విశిష్టమైన గజవాహనంపై తిరువీధులలో వైభవంగా ఊరేగించారు. గజవాహనంపై విహరిస్తున్న సిరుల తల్లిని దర్శించుకున్న భక్తులు పరవశించిపోయారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఈవో హరేంద్రనాథ్, ఏఈఓ దేవరాజులు, ఏవీఎస్ఓ రాధాకృష్ణమూర్తి, సూపరింటెండెంట్ రమేష్, ఇన్స్పెక్టర్లు ప్రసాద్, సుభాస్కర్ నాయుడు, చలపతి, సుబ్బరాయుడు, ఆలయ అర్చకులు, సిబ్బంది, పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

డైరీ వ్యర్థాలతో..

కలుషితమైన చెరువులు

- రసాయనాల దెబ్బతో మృతి చెందిన చేపలు, పాములు
- ఆందోళనలో పసుపత్తూరు పంచాయతీ వాసులు
- తక్షణం స్పందించి చెరువులను పరిశీలించిన ఎమ్మెల్యే అమర్
- వెంటనే సమస్య పరిష్కారం కావాడమే గాక బాధ్యులపై చర్యలు తీసుకోవాలని అధికారులకు ఆదేశాలు
- పంచాయతీ ప్రజలు అప్రమత్తతో ఉండాలని విజ్ఞప్తి

2లో

యుద్ధ ప్రాతిపదికన నష్టపరిహార చర్యలు

(మొదటి పేజీ తరువాయి) వ్యాధులు వ్యాప్తి చెందకుండా ఫీవర్ సర్వే నిర్వహించి, దోమల లార్వా నివారణ చర్యలు తీసుకోవాలన్నారు. చెరువులు, కాజ్‌వేలు వద్ద వరదప్రవాహం తగ్గే వరకు ఇరిగేషన్ అధికారులు పర్యవేక్షణ కొనసాగించాలని సూచించారు. జిల్లాలోని ట్యాంకులు నిండుకుండలుగా ఉండడంతో రబీ సీజన్ అవసరాల కోసం నీటిని నిల్వచేసుకోవాలని సూచించారు. తుఫాన్ ప్రభావంతో దెబ్బతిన్న రహదారులను ఆర్అండ్‌బీ, నేషనల్ హైవే శాఖల సమన్వయంతో త్వరగా పునరుద్ధరించాలని ఆదేశించారు. అవసరమైతే ఉపాధి హామీ పథకం కింద రోడ్ల మరమ్మతులు చేయాలని తెలిపారు. విద్యుత్ పునర్నిర్మాణ పనులను వేగవంతం చేయాలని, పునరావాస కేంద్రాల్లో ఉన్న బాధితులకు ప్రతి కుటుంబానికి రూ.3 వేలు చొప్పున నిత్యావసర సరుకులు అందేలా చూడాలని కలెక్టర్ ఆదేశించారు. 25 కేజీల బియ్యం, ఒక కేజీ కందిపప్పు, ఒక లీటర్ వంటనూనె, ఒక కేజీ ఉల్లిపాయలు, ఒక కేజీ చక్కెర వంటి వస్తువులు అందించాలని సూచించారు. పంచాయతీరాజ్, మున్సిపల్ శాఖలు శానిటేషన్ పనులపై ప్రత్యేక శ్రద్ధ చూపాలని సూచించారు. సచివాలయ సిబ్బంది క్షేత్రస్థాయిలో పర్యటించి పరిస్థితిని పర్యవేక్షించాలని, చెరువులు, బీచ్‌ల వద్ద ప్రజలు వెళ్లకుండా రెవెన్యూ శాఖ అప్రమత్తంగా ఉండాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ సమావేశంలో డీఆర్ఓ నరసింహులు, ఆర్‌డీఓ రామ్మోహన్, పౌర సరఫరా అధికారి శేషాచలరాజు తదితరులు పాల్గొన్నారు.

ముంచెత్తిన మొంథా

(మొదటి పేజీ తరువాయి) మరణించారని అలాగే ఒక ఆవు మృతి చెందినట్లు తెలిపారు. జిల్లాలో తుఫాను కారణంగా జరిగిన నష్టం పై అన్ని శాఖలు సమగ్రంగా ప్రతిపాదనలు సిద్ధం చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించడం జరిగిందని. ఈ ప్రతిపాదనలు అందిన వెంటనే ప్రభుత్వానికి నివేదించడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు.

అంటువ్యాధులు ప్రబలకుండా

చర్యలు చేపట్టండి

- కమిషనర్ ఎన్.మౌర్య

విశాలాంధ్ర - తిరుపతి : వర్షాల వలన నగరంలోని ప్రజలకు అంటువ్యాధులు ప్రబలకుండా అన్ని రకాల చర్యలు చేపట్టాలని నగరపాలక సంస్థ కమిషనర్ ఎన్.మౌర్య అధికారులు ఆదేశించారు. బుధవారం ఉదయం నగరంలోని స్కావేంజర్స్ కాలనీ, అబ్బన్న కాలనీ, మారుతినగర్ తదితర ప్రాంతాల్లో పారిశుధ్య పనులను పరిశీలించారు. తుఫాన్ వలన గుంతలు పడ్డ రోడ్లు, మురుగునీటి కాలువలను పరిశీలించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ వర్షాల వలన అక్కడక్కడా నిలబడ్డ వర్షపు నీటి వలన అంటురోగాలు ప్రబలే అవకాశం ఉందన్నారు. కాబట్టి ఎక్కడ వర్షపునీరు, చెత్త లేకుండా శుభ్రం చేయాలని తెలిపారు. వర్షపు నీరు ఆగిన్న ప్రాంతాల్లో మలాథిన్ పిచికారీ చేయాలని, ఆయిల్ బాల్స్ వేసి గోమల లార్వా వృద్ధి చెందకుండా చూడాలని తెలిపారు. శుభ్రం చేరిన ప్రాంతాల్లో బ్లీచింగ్ చల్లాలని తెలిపారు. దోమలు వృద్ధి చెందకుండా అన్ని వార్డుల్లో ప్రతిరోజూ పాగింగ్ చేయాలని అధికారులకు సూచించారు. వర్షం వలన పాడైనా రోడ్లు, మురుగునీటి కాలువల ను మరమ్మత్తు చేసేందుకు ప్రణాళికలు సిద్ధం చేయాలని ఇంజినీరింగ్ అధికారులను ఆదేశించారు. కమిషనర్ వెంట 33 వ వార్డు కార్పొరేటర్ దూది కుమారి, సూపరింటెండెంట్ ఇంజినీర్ శ్యాంసుందర్, మునిసిపల్ ఇంజినీర్లు తులసి కుమార్, హెల్త్ ఆఫీసర్ డాక్టర్ యువ అన్వేష్, రెవెన్యూ ఆఫీసర్ సేతుమాధవ్, ఏసిపి మూర్తి, డి.ఈ లు రాజు, శిల్ప, సర్వేయర్ కోటేశ్వరరావు, శానిటరీ సూపర్ వైజర్ సుమతి తదితరులు ఉన్నారు.

డిప్యూటీ సీఎం కార్యాలయముట్టడికి సిద్ధం కండి

(మొదటి పేజీ తరువాయి) పడాల రమణ హాజరై మాట్లాడుతూ భవన నిర్మాణ కార్మికులకు సంక్షేమ బోర్డు చట్టం 1996.ను పటిష్టంగా అమలు చేస్తూ వెల్ఫేర్ బోర్డు ద్వారా పథకాలు అమలు చేస్తామని ఎన్నికల్లో హామీ ఇచ్చిన కూటమి ప్రభుత్వం హామీని గాలికి వదిలి సమీక్షలు సభలు పేరుతో కాలం గడుపుతూ సమస్యలను మరింత జటిలం చేస్తుందని అన్నారు గత ప్రభుత్వం సంక్షేమ బోర్డును నిర్వీర్యం చేసిందని కార్మికుల కడుపులు కొట్టిందని కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే కార్మికుల కన్నీరు తుడుస్తామని గత ప్రభుత్వం రద్దు చేసిన సంక్షేమ పథకాలన్నీ అమలు చేయడంతో పాటు మరిన్ని పథకాలతో కార్మికుల సంక్షేమ ధ్యేయంగా కోటము ప్రభుత్వం పని ఇవ్వగలం పాదయాత్రలో అనేక జిల్లాలో మాట్లాడిన మంత్రి నారా లోకేష్ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ఇప్పుడు కనీసం ఇచ్చిన మాటకు కట్టుబడిన దాఖలాలు కనబడటం లేదని ఉప ముఖ్య మంత్రి పవన్ కళ్యాణ్ భవన నిర్మాణ కార్మిక వెల్ఫేర్ బోర్డుకు తన సొంత నిధులు కోటి.రూపాయలు ఆర్థిక సహాయం చేస్తానని ఇచ్చిన హామీ మరిచిపోయారా అని ప్రశ్నించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి సంవత్సర కాలం గడిచిపోయిందిని అధికారుల చుట్టు ఎమ్మెల్యేలకి మంత్రులకి జిల్లా కలెక్టర్ కు అనేక దపాలుగా .నిరసన తెలియజేసి వినతి పత్రాలు ఇచ్చిన సంక్షే బోర్డు ను. పునరుద్ధనకై ఈ ప్రభుత్వం ఏమాత్రం చర్యలు తీసుకోలేదుని ఆవేదన వ్యక్తం చేశారు గత అసెంబ్లీ సమావేశంలో కూటమి ఎమ్మెల్యేలు భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ బోర్డు ను పునరుద్ధరణ చేస్తాం వాళ్లకి ఎన్నికలలో హామీ ఇచ్చాం అని మీ ఎమ్మెల్యేలు చెప్పిన ఈ ప్రభుత్వానికి తన ఎమ్మెల్యేలు చెప్పిన కూడా ఏమాత్రం ఛీమ కొట్టినట్టు కూడా లేదని ఇప్పటికైనా కూటమే ప్రభుత్వం ముఖ్యమంత్రి 1996 చట్టాన్ని సుప్రీంకోర్టు తీర్పు ప్రకారంగా భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ బోర్డు నిధులను కార్మికులకే అందే విధంగా ఇతర రాష్ట్రాల మాదిరిగా మన రాష్ట్రంలో కూడా సంక్షేమ పథకాలు అమలు చేయాలని పెండింగ్లో ఉన్న 46వేల క్లెయిమ్స్ రిలీజ్ చేయాలని డిమాండ్ చేస్తున్నాం లేని పక్షంలో ఏఐటీయూసీ ఆధ్వర్యంలో ఇతర కార్మిక సంఘాలను కలుపుకొని భవన నిర్మాణ కార్మికుల సమీకరించి డిసెంబర్ నెలలో చలో మంగళగిరి లో ఉప ముఖ్యమంత్రి కార్యాలయం ముట్టడి నిర్వహిస్తామని అందుకు భవన నిర్మా ణంగా కార్మికులు అందరూ సిద్ధంగా ఉండాలని పిలుపునిచ్చారు ఏఐటీ యూసీ జిల్లా గౌరవ అధ్యక్షులు ఎస్.నాగరాజు బిల్డింగ్ వర్క యూనియన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎన్ శ్రీరాములు. మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఎన్నికలలో ఇచ్చిన హామీ ప్రకారంగా 12 నెలల కావస్తున్న సంక్షేమ బోర్డును పునరుద్ధరణ చేయలా పెండింగ్లో ఉన్న 46,000 క్లైమ్సు రిలీజ్ చేయలేదు అని ఆవేదన చెందుతున్నారు 2014లో ఇప్పుడున్న ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు అధికారంలో ఉన్నప్పుడు భవన నిర్మాణ కార్మికులకు పనిముట్లు ఇచ్చారు ఆ పనిముట్లు ఇంకా లేబర్ ఆఫీస్ లో తుప్పు పడుతున్నాయని ఆ పనిముట్లన్నీ ఎవరైతే రిజిస్టర్ అయిన కార్మికులు ఉన్నారు వారికి అందజేయాలని ఈ ప్రభుత్వాన్ని నిలదీస్తున్నాం అలాగే పట్టణ మండల ప్రాంతాల్లో భవన నిర్మాణ కార్మికులు ఇంటి అద్దె ఇల్లు కట్టుకోలేక కుటుంబ పోషణ కరువై పనులు సక్రమంగా దొరక్క నిత్యవసర వస్తువులు ధరలు పెరిగాయి. అంటే భవన నిర్మాణ కార్మికులకు చాలా దుర్భర జీవితంలో అనుభవిస్తున్నారు ఇప్పటికైనా ఈ ప్రభుత్వం భవన నిర్మాణ కార్మికులకు ఇంటి స్థలాలు మంజూరు చేయాలి సంక్షేమ బోర్డును వెంటనే పునరుద్ధన చేయాలి. లేనపక్షంలో భవిష్యత్తు కార్యక్రమం రూపొందిస్తామని ప్రభుత్వా నికి హెచ్చరించారు ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ గోపీనాథ్, దాసరి చంద్ర, మణి,శ్రీనివాసులు జయరామయ్య, సురేష్,డేవిడ్,మూర్తి, కృష్ణమూర్తి నాయకులు పాల్గొన్నారు.

కలుషితమైన చెరువులు

విశాలాంధ్ర - గంగవరం: మండలంలోని ఒక ప్రైవేటు డైరీ కారణంగా పలు చెరువులు కలుషితంగా మారాయి. ఆ డైరీ నుంచి వెలువడే రసాయనలతో కూడిన కలుషిత నీరు చెరువులకు చేరడంతో చేపలుమరియు పాములు మృతి చెందాయి. దీంతో విషయం తెలుసుకున్న స్థానిక ఎమ్మెల్యే అమర్నాథ్ రెడ్డి తక్షణమే స్పందించి బుధవారం గంగవరం మండలం పసుపత్తూరు పంచాయతీలోని వనపగుంట, చిన్నకుంట్ల చెరువు, తుమకుంట, చిన్నకృష్ణయ్య చెరువులను మండల నాయకులు, అధికారులతో కలసి పరిశీలించారు. ఇక్కడ ఇండస్ట్రియల్ ప్రాంతంలోని ఫామ్ గెట్ డైరీ వ్యర్థాల కారణంగా వనపకుంట, తూము గుంట, కమ్మ వాళ్ళ కుంట చెరువులలో నీరు కలుషితమై చేపలు మృతి చెందినట్లు ప్రాథమిక నిర్ధారణకు వచ్చారు. దీంతో అధికారుల అలసత్వంపై తీవ్ర అగ్రహానికి గురైన ఆయన వారిని అప్రమత్తం చేసి వెంటనే చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. చెరువులలో కలుషితమైన నీటిని ప్రజలు వినియోగించకుండా చూడాలని అదేవిధంగా పశువులు ఇతర జంతువులు నీటిని తాగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఇక అదే విధంగా చెరువులలో నీరు కలుషితం కావడానికి కారణమైన బాధ్యులపై వెంటనే చర్యలు తీసుకోవాలని పొల్యూషన్ కంట్రోల్, ఫిషరీస్ రెవిన్యూ మరియు ఇరిగేషన్ అధికారులకు ఆదేశించారు. మరోవైపు ఇప్పటిదాకా జరిగిన నష్టాన్ని అంచనా వేసి బాధ్యుల నుంచి రాబట్టాలని అధికారులకు తెలిపారు. భవిష్యత్తులో తిరిగి ఇలాంటివి జరగకుండా చర్యలు తీసుకోవాలన్నారు. మరో వైపు చెరువు కట్టలు, సప్లై ఛానల్‌కు సంబంధించి వివరాలను గ్రామస్తులను అడిగి తెలుసుకున్నారు. సమస్యను అధికారులు త్వరగా పరిష్కరిస్తారని అంతవరకు పంచాయతీ వాసులు కలుషితమైన నీటిని వాడకుండా అప్రమత్తంగా ఉండాలని ఈ సందర్భంగా ఆయన వారిని కోరారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ రాజన్న, తహసిల్దార్ రేఖా రెడ్డి, ఇరిగేషన్ డిఈ చౌక్లా నాయక్, ఏఈ లక్ష్మీనారాయణ, సర్వేయర్ రవి, అసిస్టెంట్ ఇన్స్పెక్టర్ ఆఫ్ ఫిషరీష్ పయనిలతో పాటు గంగవరం మండల నాయకులు విష్ణువర్ధన్ రెడ్డి, సోమశేఖర్ గౌడ్, ప్రతాప్ రెడ్డి, ప్రసాద్ నాయుడు, భాస్కర్ రెడ్డి,గిరిధర్ గోపాల్, సోము, శేఖర్,రెడ్డప్ప, శీన, బాలాజీ నాయుడు, వెంకటప్ప తదితరులున్నారు.

సిలిండర్ పేలి కూలిన ఇంటిని పరిశీలించిన పూతలపట్టు ఎమ్మెల్యే

విశాలాంధ్ర - పూతలపట్టు: పూతలపట్టు నియోజకవర్గం,ఐరాల మండలంలోని కాణిపాకం పంచాయతీ హరిజనవాడలో బుధవారం ఉదయం సిలిండర్ పేలి మహిళకు తీవ్ర గాయాలు అయినా విషయం తెలిసిందే.. సమాచారం అందుకున్న పూతల పట్టు ఎమ్మెల్యే మురళీమోహన్ ఘటన స్థలానికి చేరుకుని పరిశీలిం చారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మురళీమోహన్ మాట్లాడుతూ గాయపడిన పాపమ్మకు ఉచితముగా మెరుగైన వైద్యం అంది స్తామని ఇల్లు ప్రభుత్వం తరఫున ఇల్లు నిర్మిస్తామని హామీ ఇచ్చారు ప్రభుత్వం తరఫున కుటుంబ సభ్యులను ఆదుకుంటామని ఆయన కుటుంబ సభ్యులకు తెలిపారు . స్థానిక ఎస్సై నరసింహులు సబందికలిసి సంఘటన స్థలానికి చేరుకొని తిలిండర్ పేర్లను విషయము ఆరా తీశారు దీనిపై ఆయన విషయము తెలుసుకుని కేసు నమోదు చేశారు గాయపడిన పాపమ్మకు ఉచితంగా వైద్యం చేయిస్తామని ప్రభుత్వం తరఫున ఆదుకుంటామని కుటుంబ సభ్యులకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కాణిపాకం దేవస్థానం చైర్మన్ మణి నాయుడు, టిడిపి అధ్యక్షులు హరిబాబు నాయుడు, కాణిపాకం మాజీ సర్పంచ్ మదన్మోహన్, కాణిపాకం ఎస్సై నరసింహులు, సిబ్బంది, స్థానిక నాయకులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

జాతీయ స్థాయి కుస్తీ పోటీలకు నరహరి పేట విద్యార్థిని శరణ్య

విశాలాంధ్ర-గుడిపాల: గుడిపాల మండలంలోని నరహరి పేట జాతీయ ఉన్నత పాఠశాల ప్లస్‌వన్ విద్యార్థిని శరణ్య రాష్ట్ర స్థాయిలో ప్రతిభ కనబరిచింది. ఈనెల 21 నుండి 23 వరకు స్కూల్ గేమ్ ఫెడరేషన్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ ఆధ్వర్యంలో జరిగిన రాష్ట్ర స్థాయి కుస్తీ పోటీల్లో 76 కిలోల ఫ్రీ స్టైల్ విభాగంలో బంగారు పతకం సాధించింది. శరణ్య రాబోయే నవంబర్ 1 నుండి హర్యానా రాష్ట్రంలోని పానిపట్‌లో జరగనున్న జాతీయ స్థాయి కుస్తీ పోటీల్లో ఆంధ్రప్రదేశ్ తరఫున పాల్గొననుంది. ఈ సందర్భంగా మాజీ మండల ఎంపీపీ దీపశ్రీ అనిల్ ఆమెకు ప్రోత్సాహకంగా ఐదు వేల రూపాయలు అందజేశారు. మన ఊరు, జిల్లా, రాష్ట్రానికి కీర్తి తేవాలని శుభాకాంక్షలు తెలిపారు. క్రీడా రంగంలో గ్రామీణ ప్రాంతాల నుంచి ఇలాంటి ప్రతిభావంతుల ఎదుగుదల స్ఫూర్తిదాయకమని స్థానికులు అభినందనలు తెలిపారు.

బహిరంగ ప్రకటన

నా కక్షిదారులు అయిన **వెరిటాస్ ఫైనాన్స్ ప్రైవేట్ లిమిటెడ్, పలమనేరు శాఖ** వారి సూచనల మేరకు తెలియజేయడ మేమనగా... వై.రెడ్డి కిషోర్ తండ్రి నాగరాజు, పుంగనూరు వారు దిగువ తెలిపిన స్థిరాస్తిపై రుణ సంబంధ విషయమై బ్యాంకు వారిని సంప్రదించి యున్నారు. కానీ షెడ్యూలు స్థిరాస్తికి సంబంధించిన రుణ విషయమై ఎవరికైనా ఏదైనా అభ్యంతరములు ఆక్షేపణలు వున్నయెడల దిగువ తెలిపిన సంతకం దారుకు 7 రోజులలోపు సంప్రదించి తెలియజేయ గలరు. అనంతరం వచ్చు ఆక్షేపణలు, అభ్యంతరములు పరిగణించబడవని తెలియజేయడమైనది.

SCHEDULE : Chittoor District, Chittoor ZPP, Punganur Municipality, Block No.26, Thatimakulapalem, - Bounded on East: 3ft wide road, West: Sandhu Veedhi, North: Site of B.Venkatamma, SOuth: House of Y.Nagaraju. In between this East - West: 16 ¼, North-South: 17 ½, in this Constructed RCC House.

మావిళ్ళ హరీష్, అడ్వకేట్,
తిరుపతి, సెల్: 9949995779

ఇల్లు కోల్పోయిన వారికి బియ్యం, కూరగాయలు పంపిణీ

విశాలాంధ్ర - కార్వేటినగరం : గత మూడు రోజులుగా కురిసిన వర్షానికి కోటర్వేడు దళిత వాడలో ఒక పూరి గుడిసె లో నీళ్లు రావడంతో వారికి ప్రభుత్వం తరఫున ఆదుకోవాలని ఎమ్మెల్యే డాక్టర్ థామస్ తెలియ చెప్పడంతో ఎమ్మెల్యే ఆదేశంతో కుటుంబ బాధితులకు బియ్యం కూరగాయలు బుధవారం ఎమ్మెల్యే సోదరులు వి రాజా ఆధ్వర్యంలో పంపిణీ చేశారు. ఈ సందర్భంగా రాజా మాట్లాడుతూ ఎమ్మెల్యే థామస్ ప్రజలకు అండగా ఉంటారని భరోసా ఇచ్చారు. ఆ ఇళ్లల్లో నీరు లేకుండా చూడాలని సంబంధిత కార్యదర్శికి చెప్పారు. కార్యదర్శి కనకరాజు మోటార్ పెట్టి వాటి ద్వారా నీళ్లు లేకుండా చర్యలు చేపడతామని తెలిపారు. సర్వే చేపట్టి డ్రైనేజ్ కాలువ ఏర్పాటుకు కృషి చేస్తామన్నారు అక్కడ వారు శాసనసభ్యులు థామస్‌కు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ మంచి ప్రభుత్వం మీకు అండగా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు మోహన్ నాయుడు,చంద్రమోహన్, పొద్దుటూరు రాజా,ఆనగల్లు సుమన్ , గంగాధరం బాలాజీ తదితరులు పాల్గొన్నారు.

తుఫాను ప్రభావిత పంటలలో యాజమాన్యంపై అవగాహన

విశాలాంధ్ర - కార్వేటినగరం: మంతా తుఫాను వల్ల కురుస్తున్న తీవ్ర వర్షాలకు దెబ్బ తిన్న పంటలను రాస్ కృషి విజ్ఞాన కేంద్రం, తిరుపతి శాస్త్రవేత్తలు సుధాకర్, దివ్య, రాము కుమార్ కార్వేటినగరం మండల వ్యవసాయ అధికారిని హేమలతలు బుధవారంసందర్శించి ఆహార మరియు ఉద్యాన పంటలలో నష్టం తగ్గించుకోవటానికి తీసుకోవలసిన జాగ్రత్తలు గురించి అవగాహన కల్పించారు. ముంపునకు గురైన చెరకు పంటకు మురుగు నీటి కాలువలు ఏర్పాటు చేసి అధికంగా ఉన్న నీటిని తొలగించి 19:19:19 ను ఎకరాకు ఒక కిలో 200 లీటర్ల నీటిలో కలిపి పిచికారీ చేసుకోవాలని, నెలలో తేమ శాతం అధికంగా ఉండటం వలన కలిగే ఇనుమదాతు లోప నివారణకు ఫార్ములా 4 ఎకరాకు ఒక కిలో వారం రోజుల వ్యవధిలో 2 సార్లు పిచికారీ చేసుకోవాలని తెలిపారు. అదే విధంగా ముంపుకు గురైన పసుపు, అల్లం, కొబ్బరి, బొప్పాయి పంటలలో పోషక లోపాలు గుర్తించి నివారణకు పొటాషియం నైట్రేట్ 5 గ్రాములు, సూక్ష్మ పోషకాల మిశ్రమం 5 గ్రాములు లీటరు నీటికి కలిపి పిచికారీ చేయాలని సూచించారు. వర్షాలు ఆగిన తరువాత ఈ పంటలలో సిఫారసు చేసిన ఎరువులను వేయాలని తెలిపారు. తరువాత మండలం స్వచ్ఛ భారత్ మరియు విజిలెన్స్ అవగాహన వారోత్సవాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రైతులు దాము, చిరంజీవి తదితరులు పాల్గొన్నారు.

నేడు చట్టాలపై అవగాహనా కార్యక్రమం

విశాలాంధ్ర - గంగాధర నెల్లూరు : నేడు చట్టాలపై అవగాహన, ప్రాముఖ్యతపై సమావేశం నిర్వహించ నున్నట్లు ఎంపీడీవో మనోహర్ గౌడ్ తెలిపారు. 30వ తేదీ గురువారం గంగాధర నెల్లూరు మండల పరిషత్ సమావేశ మందిరంలో ఉదయం 11 గంటల నుండి 12 గంటల వరకు జిల్లా సివిల్ జడ్జి, జిల్లా లీగల్ సర్వీసెస్ అథారిటీ ఎంఎస్ భారతి హాజరయ్యి ప్రజలకు అవగాహన కలిగిస్తారని పేర్కొన్నారు. ఈ సమావేశానికి చిత్తూరు జిల్లా పరిషత్ సీఈఓ, డిప్యూటీ సీఈవో, మండల స్థాయి అధికారులు పాల్గొంటారని తెలిపారు. ఈ సమావేశంలో ప్రధానంగా ప్రజలకు చట్టపరమైన హక్కులు, బాధ్యతలు, చట్టాలకు సంబంధించిన సమాచారంపై అవగాహన కల్పించడం జరుగుతుందన్నారు. మండల ప్రజలు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని కోరారు.

రెడ్డిషరీఫ్ కుటుంబాన్ని పరామర్శించిన శంకర్ రెడ్డి

విశాలాంధ్ర - వరదయ్యపాలెం: తిరుపతి జిల్లా సత్యవేడు నియోజకవర్గం షరీఫ్ కుటుంబ పరిస్థితిని వినిచలించిపోయిన శంకర్ రెడ్డి...షరీఫ్ కుటుంబాన్ని పార్టీ అన్ని విధాల ఆదుకుంటుందిబి శంకర్ రెడ్డిగత మూడు రోజుల క్రితం తెలుగు గంగ కాలు వలో బాలుడిని కాపాడబోయి బాలుడితోపాటు గల్లంతయిన వరదయ్యపాలెం కు చెందిన షరీఫ్ మృతి చెందడంతో ఆ కుటుంబం రోడ్డున పడిందని... రెక్కాడితేగాని డొక్కాడని పరిస్థితి ఆ కుటుంబానికి....ఇంటి పెద్ద దిక్కు ను కోల్పోవడంతో ఆ కుటుంబం రోడ్డున పడింది... విషయం తెలుసుకున్న తెలుగుదేశం పార్టీ నియోజ కవర్గ ప్రోగ్రాం కోఆర్డినేటర్ శంకర్ రెడ్డి... ఆ కుటుంబాన్ని పరామర్శించారు పార్టీ తరఫున భరోసాని ఇచ్చారు.ఈ సందర్భంగా మీడియాతో శంకర్ రెడ్డి మాట్లాడు తూ... షరీఫ్ మృతి తర్వాత ఆ కుటుంబం ఆవేదన ఏ స్థాయిలో ఉందో.. వర్ణనాతీ తం అని, షరీఫ్ పార్టీ కార్యకర్త కాబట్టి పార్టీ దృష్టికి ఈ విషయాన్ని తీసుకుని వెళ్లి కచ్చితంగా ఈ కుటుంబాన్ని అన్ని విధాలుగా పార్టీ ఆదుకునేటట్లు ముఖ్యంగా పిల్లల ఉజ్వల భవిష్యత్తుకు వారి చదువులకు ప్రత్యేక చొరవ చూపిస్తానని నిలవడానికి కూడా నీడలేని ఆ కుటుంబానికి వెంటనే ఇంటి స్థలాన్ని కేటాయించి ప్రభుత్వం ద్వారా ఇంటిని కూడా మంజూరు చేయిస్తానని, గౌరవ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కి, మంత్రి నారా లోకేష్ అన్న దృష్టికి తీసుకొని వెళ్లి ఇటు ప్రభుత్వం తరఫున అటు పార్టీ తరఫున అన్ని విధాల కచ్చితంగా ఆదుకుంటామని హామీ ఇచ్చారు.

తుఫాను బాధితులకు మాజీ ఎమ్మెల్యే పరామర్శ

విశాలాంధ్ర -శ్రీకాళహస్తి: తుఫాను బాధితులను బుధవారం మాజీ ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్ రెడ్డి పరామర్శించారు. మండలంలోని అబ్బాబట్లపల్లి అరుంధతి వాడ, ముళ్ళపూడి ఎస్టీ కాలనీ, పోలి ఎస్టీ కాలనీలో ఆయన పర్యటించారు. ప్రజల యోగక్షే మాలు అడిగి తెలుసుకున్నారు. ప్రతి గడపకు వెళ్లి వర్షం కారణంగా దెబ్బతిన్న ఇళ్లను పరిశీలించారు. ఈ సందర్భంగా నిరుపేదలకు దుప్పట్లు పంపిణీ చేశారు. మొంథా తుఫాను కారణంగా పంటను నష్టపోయిన రైతులకు... అలాగే ఇళ్లు పోగొట్టుకున్న వారికి తక్షణమే ప్రభుత్వం అన్ని విధాల సహాయ సహకారాలు అందించాలని విజ్ఞప్తి చేశారు. ప్రతి గ్రామంలో ఉచిత వైద్య శిబిరాలు నిర్వహించాలని కోరారు. కార్యక్రమంలో బిర్రి హేమభూషణ్ రెడ్డి, శ్రీకాళహస్తి మండల అధ్యక్షుడు చెవిరెడ్డి మధుసూదన్ రెడ్డి, వయ్యాల మనోహర్ రెడ్డి, రంగినేని చెంచయ్య నాయుడు, సర్పంచులు బాలిరెడ్డి, చెలికం నాగరాజారెడ్డి, సురేంద్ర యాదవ్, భక్త కంతేశ్వర రెడ్డి, రవి శేఖర్ బాబు, శ్రీకాళహస్తి నియోజకవర్గ మైనారిటీ సెల్ అధ్యక్షులు పఠాన్ ఫరీద్ తదితరులు పాల్గొన్నారు.

సూర్య నగర్‌లో రోడ్డు వేయాలి

- స్థానికులు నిరసన

విశాలాంధ్ర - పుంగనూరు: పట్టణంలోని సూర్యనగర్‌లో ఉన్న రోడ్డు గుంతల పడి నీరు నిలువ ఉండడంతో రాకపోకలకు తీవ్ర ఇబ్బంది కలుగుతుందని స్థానికులు బుధవారం రోజున రోడ్డులో నిరసన కార్యక్రమం చేపట్టారు ఈ సందర్భంగా స్థానికులు మాట్లాడుతూ చాలా సంవత్సరాలుగా ఈ రోడ్డు గుంతల మయమై బురద మడిని తలపిస్తున్న ఏ నాయకుడు గాని అధికారి గాని పట్టించుకోవడం లేదన్నారు. ఈ రోడ్డులోనే అధికమంది విద్యార్థులు స్కూలుకు వెళ్లడానికి నిత్యము రాకపోకలు జరుపుతున్నా రన్నారు. ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని పలుమార్లు అధికారులు దృష్టికి తీసుకుని వెళ్లిన ప్రయోజనం లేకుండా పోయిందన్నారు అందుకనే ఇప్పటికైనాఈ రోడ్డు వేయగలరని ఈ నిరసన కార్యక్రమం చేపట్టామన్నారు.

రాష్ట్ర స్థాయికి విద్యార్థి ఎంపిక

విశాలాంధ్ర - బుచ్చినాయుడు కండ్రిగ: మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యనభ్యసిస్తున్న వై సాయికుమార్ రాష్ట్ర స్థాయి హ్యాండ్ బాల్ గేమ్ ఎంపికైనట్లు ప్రధానోపాధ్యాయుడు కె రమణయ్య బుధవారం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన వివరిస్తూ 24/10/25 తేదీన మదనపల్లిలో జరిగిన హ్యాండ్ బాలు జిల్లా స్థాయి పోటీలు ప్రతిభ కనపరచడంతో తెనాలిలో 1/11/25 జరిగే రాష్ట్రస్థాయి హ్యాండ్ బాల్ పోటీలకు ఎంపిక అవ్వడం జరిగింది. రాష్ట్రస్థాయిలో గెలుపొందిన అనంత రం జాతీయ స్థాయికి ప్రదీప్ కనపరచదానికి పాఠశాల తరపున ప్రోత్సహి స్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ఫిజికల్ డైరెక్టర్లు మస్తానయ్య, హరి బాబు, ఇతర ఉపాధ్యాయులు ఆ విద్యార్థిని అభినందించడం జరిగింది.

పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలి

- గిరిజనులకు అవగాహన

విశాలాంధ్ర - బుచ్చినాయుడు కండ్రిగ: కురిసిన వర్షాలకు గ్రామ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలంటే ప్రాథ మిక ఆరోగ్య అధికారి సి. హెచ్ వెంకటేశ్వర్లు గిరిజనులకు అవగాహన కల్పించారు. మండల కేంద్రంలోని ఉన్న లక్ష్మీపురం గిరిజన కాలనీలో బుధవారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సిబ్బంది సీజనల్ వ్యాధులపై అవగాహన కల్పిం చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వర్షాల ప్రభా వంతో గ్రామ పరిసరాలతో పాటు గృహ పరిసరాలను కూడా పరిశుభ్రంగా ఉంచుకునే చర్యలు తీసుకోవాల న్నారు.త్రాగు నీరు వేడి చేసుకొనితాగాలన్నారు. దోమలు వృద్ధి చెందకుండా జాగ్రత్తగా ఉండాలన్నారు. తాగే నీరు కలుషితం కాకుండా చూసుకోవాలి, మలేరియా, డెంగ్యూ, చికెన్ గున్యా, వ్యాధులు ప్రబలకుండా జాగ్రత్తగా ఉండాలని తెలిపారు. ఈ కార్యక్ర మంలో పాఠశాల హెడ్ మాస్టర్ ఆరోగ్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

తుఫాన్ దెబ్బకు రోడ్లు గుంతలమయం

విశాలాంధ్ర - గూడూరు: గూడూరు పట్టణంలో గత రాత్రి తుఫాన్ తీరం దాటడంతో వర్షాలు పూర్తిగా తగ్గు ముఖం పట్టాయి దీంతో ప్రజలు వారి పనులలో నిమగ్నమయ్యారు. వర్షాలతో పలు ప్రాంతాల రోడ్లు గుంతల మయంగా తయార య్యాయి. అలాగే పంబలేరు కాలువ ఉధృతంగా ప్రవహించ దంతో అటువైపు రాకపోకలను నిలిపివేశారు. తుఫాన్ ప్రభావం డివిజన్‌లో పెద్దగా లేకపోవడంతో అధికారులు ఊపిరి పీల్చుకున్నారు.

సురేష్ రెడ్డి మృతి బాధాకరం: ఎమ్మెల్యే

విశాలాంధ్ర - చంద్రగిరి: చంద్రగిరి పట్టణ టిడిపి సీనియర్ నాయకుడు మాజీ జడ్పీటిసి వీరంగారి రమేష్ రెడ్డి తమ్ముడు, మాజీ ఎంపిటిసి సురేష్ రెడ్డి (గోపి స్వామి) మృతి బాధాకరమని ఎమ్మెల్యే పులివర్తి నాని అన్నారు. సురేష్ రెడ్డి బుధవారం ఉదయం అనారోగ్యంతో ఆకస్మికంగా మృతి చెందటాన్ని స్థానిక నాయకులు ద్వారా తెలుసుకున్న నాని చంద్రగిరి చేరుకుని సురేష్ రెడ్డి పార్థివదేహానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను ఓదార్చి ధైర్యంగా ఉండాలని తెలిపారు. చంద్రగిరి మండల అధ్యక్షులు బాలకృష్ణ, తిరుపతి రూరల్ మండల అధ్యక్షులు ఈశ్వర్ రెడ్డి, వ్యవసాయ మార్కెట్ ఛైర్మన్ గౌస్ బాషా, ముడిపల్లి సురేష్ రెడ్డి, నరశింగాపురం సింగిల్ విండో అధ్యక్షులు రాజుల గారి వినోద్ రెడ్డి, సక్కూరి ధనుంజయ రెడ్డి కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

సోమేశ్వరుని ఆలయంలో అన్నదానం

విశాలాంధ్ర - గూడూరు: గూడూరు పట్టణంలోని త్యాగరాజు వీధిలో ఉన్న శ్రీ కామాక్షి దేవి సమేత సోమేశ్వర ఆలయంలో బుధవారం సందర్భంగా శివపార్వతులకు విశేషా లంకరణ ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. భక్తులు ఓం నమశ్శివాయ నామస్మరణ చేస్తూ పూజా కార్యక్రమాల పాల్గొని అన్నప్రసాదాలు స్వీకరించారు.

రైతులకు అందుబాటులో యూరియా

విశాలాంధ్ర-తొట్టంబేడు: రబీ సీజను ఆరంభమైన నేపథ్యంలో రైతులకు అందుబాటులో యూరియా ఉంచినట్లు తంగేళ్లపాళెం పీఏసీఎస్ అధ్యక్షులు బి.బాస్కర్ తెలిపారు. ఈ మేరకు ఆయన బుధవారం సహకార పరపతి సంఘం కార్యాలయంలో నిల్వ ఉంచిన యూరియాను పరిశీలించారు. ఎకరాకు మూడు బస్తాలు చొప్పున మూడు విడతలుగా రైతులకు ఇస్తామన్నారు. వ్యవసాయ శాఖ వారు జారీ చేసిన కార్డు చూపి... యూరియా తీసుకుని వెళ్లాలని ఆయన సూచించారు. కార్యక్రమంలో సంఘపం డైరెక్టర్లు జి. బత్తెయ్య, పి.ధనంజయలు, సీఈవో చిరంజీవి రెడ్డి పాల్గొన్నారు.

తుఫాను బాధితులను ఆదుకోండి

- సీపీఐ నేత జనమాల గురవయ్య

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: శ్రీకాళహస్తి మండలం చల్లపాళెంలో తుఫాను బాధితులను ఆదుకోవాలని సీపీఐ నియోజకవర్గ కార్యదర్శి జనమాల గురవయ్య డిమాండు చేశారు. ఈ మేరకు ఆయన బుధవారం చల్లపాళెంలో పర్యటించారు. తుపాను బాధితులతో మాట్లా డారు. దెబ్బతిన్న ఇళ్ల మరమ్మత్తుల కోసం ప్రతి కుటుంబానికి రూ.50వేలు నష్టపరిహారం చెల్లించాలన్నారు. బాధితులకు నెలకు సరిపడే నిత్యావసర సరుకులు అందివ్వాలన్నారు. దెబ్బతిన్న రోడ్లకు వెంటనే మరమ్మతులు చేపట్టాలన్నారు. కార్యక్రమంలోకుడిచేడు చంద్రబాబు, కాశీమాల మోహన్, సైదాపల్లి రవి తదితరులు పాల్గొన్నారు.

గుడ్లూరు మయూర్‌కు నియామకపత్రం అందజేత

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ తిరుపతి జిల్లా ఉపాధ్యక్షులుగా నియమింపబడిన గుడ్లూరు మయూర్ కు బుధవారం కలెక్టరు డాక్టర్ ఎస్.వెంకటేశ్వర్ నియామకపత్రం అందజేశారు. అదేవిధంగా గుడ్లూరు మయూర్‌కు శుభాకాంక్షలు తెలియచేశారు. ఈ సందర్భంగా కలెక్టరు డాక్టర్ వేంకటేశ్వర్ మాట్లాడుతూ... త్వరలో రెడ్ క్రాస్ సొసైటీ సభ్యులతో సమావేశం ఏర్పాటు చేసి చేయవలసిన పనులన్నీ త్వరిత గతిన పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకుంటామన్నారు. కార్యక్రమంలో ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ నూతన కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

ముక్కంటి సేవలో దేవదాయ శాఖ కార్యదర్శి

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: జ్ఞానప్రసూనాంబ సమేత శ్రీకాళహస్తీశ్వరస్వామిని బుధవారం దేవదాయ కార్యదర్శి హరి జవహర్ లాల్ దర్శించుకున్నారు. ధర్మకర్తల మండలి అధ్యక్షులు కొట్టే సాయిప్రసాద్, ఆలయ అధికారులు ఈయనకు స్వాగతం పలికి ప్రత్యేక దర్శన ఏర్పాట్లు చేశారు. దర్శనానంతరం మృత్యుంజయ స్వామి సన్నిధిలో ముక్కంటి శేష వస్త్రంతో సన్మానించి... స్వామి అమ్మవార్ల జ్ఞాపిక, తీర్థ ప్రసాదాలు అందజేశారు. కార్యక్రమంలో ఏఈవో మోహన్ తదితరులు పాల్గొన్నారు.

తుపాను నష్టంపై ప్రభుత్వానికి నివేదిక అందిస్తా

- కూరపాటి శంకర్ రెడ్డి

విశాలాంధ్ర - బుచ్చినాయుడు కండ్రిగ : బంగాళాఖాతంలో తీవ్ర తుఫానుకు ఏర్పడి వారం రోజులు పాటు గజగజ లాటించిన ' మొంథా ' తుఫాను కు జరిగిన నష్టాన్ని నియోజకవర్గ స్థాయిలో పరిశీలించి రెండు రోజులలో ప్రభుత్వానికి నివేదిక అందిస్తామంటూ సత్యవేడు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ కోఆర్డినేటర్ కూరపాటి శంకర్ రెడ్డి తెలిపారు. మండలంలో టీడీపీ మండల పార్టీ నాయకులు బుధవారం సత్యవేడు నియోజకవర్గ కోఆర్డినేటర్ శంకర్ రెడ్డి విడవకుండా కురిసిన వర్షం ప్రభావం తో దెబ్బతిన్న పంట పొలాలను చెరువులను కలుజులను పరిశీలించారు, కుక్కంబాకం పంచాయతీ భైరవవారి గుంట బోగడిప డడంతో నీటి ప్రవాహాన్ని గమనించి గ్రామస్తుల సమక్షంలోనే ఇరిగేషన్ అధికారులకు ఫోన్లో సమాచారం అందించి చర్యలు చేపట్టాలని ఆదేశిం చారు.కారణి పంచాయతీలో దెబ్బతిన్న పంట పొలాలను సందర్శించి నష్టపోయిన రైతులకు ప్రభుత్వం తరపున తక్షణ సహాయం అందేలా చూస్తానని భరోసా ఇచ్చారు.మొంథా తుపాను వల్ల జరిగిన ప్రాథమిక నష్టాన్ని ప్రభుత్వం అంచన వేస్తున్నదన్నారు. క్షేత్రస్థాయిలో అధికా రులు నష్టం అంచనా ప్రక్రియను అధికా రులు కొనసాగిస్తున్నారు. ఒకట్రెండు రోజుల్లో తుపాను వల్ల సంభ వించిన నష్టంపై ప్రాథమిక అంచనాలపై నివేది కను ప్రభుత్వానికి సమర్పించే అవకాశం ఉందన్నారు.తుపాను నష్టంపై వీలైనంత త్వరగా ప్రాథమిక అంచనాలు సిద్ధం చేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు దిగుస్తా అధికారులకు ఆదేశిం చారు. ప్రాథమిక అంచనాలు అందిన తర్వాత రాష్ట్ర ప్రభుత్వం కేంద్రానికి నివేదిక సమర్పించిన తరువాతే నష్ట పరిహారం కూటమి ప్రభుత్వం అందిస్తుం దన్నారు. ఈ కార్యక్రమంలో సింగల్ విండో చైర్మన్ భాస్కర్ యాదవ్, మాజీ గ్రంథాలయ చైర్మన్ తుమ్మల కన్నయ్య నాయుడు, రవి నాయుడు, మధు నాయుడు, ముని చంద్ర నాయుడు, కార్తీక్ నాయుడు, మనోహర్ నాయుడు, ఐ.టి.డి.పి రమేష్, కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు.

టీడీపీ నేత సతీమణికి నివాళి

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: ఆకస్మికంగా మృతి చెందిన టీడీపీ నేత సతీమణికి ఎమ్మెల్యే బొజ్జల వెంకటసుధీర్ రెడ్డి బుధ వారం నివాళులు అర్పించారు. శ్రీకాళహస్తి మండలం ముచ్చివోలుకు చెందిన టీడీపీ ఎస్సీ సెల్ సీనియర్ నాయకు లు మద్దిరాల రంగయ్య సతీమణి గంగమ్మ ఆకస్మికంగా మృతి చెందింది. ఈ మరణ వార్త తెలుసుకుని ఎమ్మెల్యే బొజ్జల వెంకటసుధీర్ రెడ్డి వెంటనే ముచ్చివోలుకు వెళ్లారు. అక్కడ గంగమ్మ భౌతిక కాయానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం జరిగిన ఆమె అంతిమ యాత్రలో పాల్గొని... మృతురాలి కుటుంబ సభ్యులకు ప్రగా ఢ సానుభూతి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నేత రంగినేని చెంచయ్యనాయుడు తదితరులు పాల్గొన్నారు.

కల్వర్టు నిర్మించి ప్రమాదాలు అరికట్టండి

విశాలాంధ్ర - కార్వేటినగరం : మండల పరిధిలోని కోటర్వేడు నుంచి కనకాపురం వెళ్లే దారిలో పల్లంగా తారు రోడ్డు ఉండడంతో అక్కడ నీళ్లు నిలిచిపోవడంతో ప్రయాణికులకు ద్విచక్ర వాహనదారులకు వర్షం పడితే వెళ్లడానికి ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తరచు ప్రమాదాలు జరుగుతుందని మాజీ ఎంపీటీసీ టిడిపి నాయకులు గంగాధరం ఎమ్మెల్యే సోదరులు వి రాజాకు వివరించారు. ఈ విషయాన్ని ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లి సమస్యను పరిష్కరించడం జరుగుతుందన్నారు. అదేవిధంగా హ నికాపురం గ్రామంలో14 కుటుంబాలు జీవనం సాగిస్తుందని వర్షానికి నీళ్లు రావడంతో వారికి కూడా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని టిడిపి నాయకులు చంద్ర మోహన్ రాజా దృష్టికి తీసుకొచ్చారు బుధవారం స్వయంగా పరిశీ లించి ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు మోహన్ నాయుడు బాలాజీ పొద్దుటూరు రాజా, సుమన్, తదితరులు పాల్గొన్నారు.

శ్రీపల్లికొండేశ్వరస్వామి వారి సేవలో..

జగ్గంపేట ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ

విశాలాంధ్ర-సత్యవేడు: సత్యవేడు నియోజకవర్గం నాగలాపురం మండలం సురుటుపల్లి గ్రామంలో ప్రసిద్ధిగాంచిన శ్రీపల్లికొండేశ్వ రస్వామి ఆలయాన్ని తిరుమల తిరుపతి దేవస్థానం పాలకమండలి సభ్యులు,జగంపేట ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ బుధవారం సందర్శించారు.జ్యోతుల నెహ్రూ కుటుంబ సమేతంగా ఆలయం వద్దకు చేరుకోగానే ఆలయ ధర్మకర్తల మండలి చైర్మన్ పద్మనాభ రాజు,కార్యనిర్వణాధికారి లత ఘన స్వాగతం పలికారు. అనంతరం ఆలయ చైర్మన్ పద్మనాభరాజు వెంట రాగ తొలత మరగదాంబిక వాల్మీకేశ్వర స్వామిని దర్శించుకుని పూజలు చేశారు. అనంతరం దక్షిణామూర్తి స్వామివారిని దర్శించుకోవడం జరిగింది.ఈ క్రమంలోని శ్రీపల్లి కొండేశ్వరస్వామి వారిని దర్శించుకుని పూజలు నిర్వహించారు.అనంతరం ఆలయ సన్నిధిలో జ్యోతుల నెహ్రూ కుటుంబ సభ్యులను ఆలయ ప్రధాన అర్చకులు కార్తికేసన్ బృందం వేద మంత్రోచ్చారణాల మధ్య ఆశీర్వదించారు. తదనంతరం జగంపేట ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రుకు ఆలయ చైర్మన్ పద్మనాభ రాజు కండువా కప్పి పూలమాలతో సత్కరించారు. అనంతరం స్వామివారి చిత్రపటాన్ని తీర్థప్రసాదా లను అందించారు.ఈ నేపథ్యంలో ప్రదోష క్షేత్రంగా బాసిల్లుతున్న శ్రీపల్లికొండేశ్వరస్వామి ఆలయ వైశష్టాన్ని ఆలయ అర్చకులు జ్యోతుల నెహ్రుకు వివరించారు.దీంతోపాటు దేవస్థా నము గోశా లను, ఆలయం మాడవీధులు సందర్శించి సమా చారం అడిగి తెలుసుకున్నారు.దర్శనం ముగించుకొని ఆలయ చైర్మన్, కార్య నిర్వాహణాధికారిణితో కలిసి నిత్యఅన్నదానం నందు కుటుంబ సమేతంగా భోజనం చేయడం జరిగింది.ఈ సందర్భంగా శ్రీజ్యోతుల నెహ్రూ మాట్లాడుతూ ఆలయం నందు నిర్వహిస్తున్న అన్నదానం,ప్రసాదములు నాణ్యతతో కూడి ఉన్నట్టు చెప్పారు.ఈ కార్యక్రమంలో ఆలయ పాలక మండల సభ్యులు హంస,రుద్రయ్య,సిబ్బంది పాల్గొన్నారు.

పురుగులు మందు తాగి మహిళ మృతి

విశాలాంధ్ర-చౌడేపల్లి: చౌడేపల్లి మండలం పెద్దకొండామర్రికి చెందిన దివాకర్ రెడ్డి భార్య పుష్పావతి(27) కడుపునొప్పి తట్టుకోలేకనేపత్యంలో ఈగల మందుతాగి ఆత్మహత్య చేసుకున్నది. కుటుంబ సభ్యుల వివరాల బుదవారం ఇంట్లో ఎటువంటి గొడవలు లేవని,బుదవారం ఉదయం ఇంటి ఆవరణలో మోనోక్రోటోపాస్ మందు తాగి అపస్మారక స్థితి లో పడిఉండగా కుటుంబ సభ్యులు చూసి చౌడేపల్లి ప్రాథమిక ఆరోగ్యకేంద్రానికి తీసుకొని వచ్చి ప్రథమ చికిత్స అందించారు. పరిస్థితి విషమించడంతో మదనపల్లి జిల్లా ఆసుపత్రికి తరలించారు. అప్పటికే మృతిచందినట్లు అక్కడ వైద్యులు నిర్ధారించారు. ఐతే పుష్పావతి గత కొన్ని రోజులుగా హెర్నియా తో బాదపడుతుందని, వారి కుటుంబ సభ్యులు తెలిపారు. పుష్పావతి మృతదేహాన్ని ఆవిడ పుట్టినిల్లు దేవరగుడిపల్లికి తీసుకొని వచ్చారు. ఈ విషయం పైన పోస్టుమార్టం చేయాలని మొదటగా పట్టుపట్టిన కుటుంబ సభ్యులు, తర్వాత పెద్దమనుషలు మాట్లాడుకొని రాజీమార్గం చేసుకున్నామని వారు తెలియజేశారు. ఈ విషయం పై పోలీసులు కూడా దేవరగుడిపల్లి కి చేరుకుని, విచారణ చేసి వెనుతిరిగారు. గ్రామంలో విషాదచాయలు అములుకున్నాయి.

కలెక్టరేట్‌లో నూతన వీడియో కాన్ఫరెన్స్ హాల్ ప్రారంభం

విశాలాంధ్ర-చిత్తూరు: జిల్లా సచివాలయంలో నూతనంగా ఏర్పాటు చేసిన వీడియో కాన్ఫరెన్స్ హాలను బుధవారం జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ ప్రారంభించారు. అత్యంత ఆధునికరణతో ఈ కాన్ఫరెన్స్ హాలను ఏర్పాటు చేశారు. జిల్లాలో గతంలో పనిచేసిన కలెక్టర్ నాగార్జున పేరుతో దీన్ని ఏర్పాటు చేశారు. జిల్లా కలెక్టర్ గా నాగార్జున గతంలో జిల్లాలో అనేక సంస్కరణలు చేపట్టినట్లు అందుకు గుర్తుగా ఈ కాన్ఫరెన్స్ హాలుకు నాగార్జున పేరు పెట్టినట్లు కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో డిఆర్ఓ మోహన్ కుమార్ ఇతర కలెక్టరేట్ సిబ్బంది పాల్గొన్నారు.

బైక్ ఢీకొని ఒకరు మృతి

విశాలాంధ్ర-సూళ్లూరుపేట: తిరుపతి జిల్లా సూళ్లూరుపేట పట్టణంలోని శేష సాయి కళ్యాణ మండపం ఎదురుగా ఎమ్మెల్యే కార్యాలయం సమీపంలో నేషనల్ హైవే రోడ్డు దాటుతున్న పుల్లయ్య అనే వ్యక్తిని బైకుపై వేగంగా వస్తున్న గుర్తుతెలియని వ్యక్తులు బైక్ తో ఢీ కొట్టడం పుల్లయ్యకు తీవ్ర గాయాలు అయ్యాయి. సమాచారం తెలుసుకున్న సూళ్లూరుపేట నియోజకవర్గ శాసనసభ్యురాలు డాక్టర్ నెలవల విజయ వెంటనే స్పందించి రోడ్డు మీద రక్తపు మడుగులో పడి ఉన్న వ్యక్తిని దగ్గరుండి ప్రభుత్వ హాస్పటల్‌కు తరలించడం జరిగింది. చికిత్స పొందుతూ పుల్లయ్య మృతి చెందినట్లు పోలీసులు తెలిపారు.

బియ్యం, కూరగాయలు పంపిణీ

విశాలాంధ్ర-చిల్లకూరు: తుఫాను ప్రభావంతో ఇబ్బందులు పడుతున్న కలవకొండ గ్రామం, ఎస్టీ కాలనీలోని 30 కుటుంబాలవారికి బియ్యం మరియు కూరగాయలను బుధవారం టీడీపీ మండల ప్రధాన కార్యదర్శి నేలటూరు చిరంజీవి మరియు ఏయంసి డైరెక్టర్ సుప్రజల ఆధ్వర్యంలో పంపిణీ చేశారు. తాహశీల్దారు శ్రీనివాసులు, రెవిన్యూ ఇన్సపెక్టర్ పూర్ణచంద్ర, విఆర్వో శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

అధికారుల సేవలు అభినందనీయం

- ఎమ్మెల్యే బొజ్జల వెంకటసుధీర్ రెడ్డి

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: మొంథా తుఫాను సందర్భంగా శ్రీకాళహస్తి నియోజక వర్గంలో అధికారులు అందించిన సేవలు అభినందనీయమని ఎమ్మెల్యే బొజ్జల వెంకటసుధీర్ రెడ్డి కొనియాడారు. తుఫాను నష్టంపై బుధవారం ఆయన పురపాలక సంఘం కార్యాలయంలో అధికారులతో సమీక్షించారు. పురపాలక సంఘం పరిధిలో జరిగిన నష్టంపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఎమ్మెల్యే బొజ్జల వెంకటసుధీర్ రెడ్డి మీడియాతో మాట్లాడారు. తుఫాను సందర్భంగా ఆర్డీవో భానుప్రకాశ్ రెడ్డితో పాటు... పురపాలక సంఘం కమిషనరు భవానీ ప్రసాద్, నాలుగు మండలాల తహసీల్దార్లు, పోలీసులు, నీటిపారుదల ధశాఖతో పాటు వివిధ శాఖల అధికారులు, కింది స్థాయి సిబ్బంది విశేష సేవలు అందించారన్నారు. అధికారులు ముందస్తు చర్యలతో ఎలాంటి ప్రాణ నష్టం జరగలేదన్నారు. భవిష్యత్తులో కూడా ఇలాగే సేవలు అందించాలని అధికారులను ఆయన కోరుకున్నారు. ఇక తుఫాను కారణంగా నష్టపోయిన వారిని ఆదుకుంటామన్నారు. పంటలు కొన్ని చోట్ల దెబ్బ తిన్నాయని... అదేవిధంగా కొంతమంది నివాసాలు కోల్పోయారని... ప్రభుత్వంతో మాట్లాడి వీరిని ఆదుకుంటామని ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి హామీ ఇచ్చారు. ఇక రాజీవ్ నగర్ లో వచ్చే నెల 3 నుంచి 15వ తేదీ వరకు స్పెషల్: డ్రైవ్ నిర్వహిస్తామన్నారు. సెలవు రోజుల్లో తప్ప మిగిలిన రోజుల్లో ఈ స్పెషల్ డ్రైవ్ ఉంటుందన్నారు. ప్రజలు ఈ అవకాశం వినియోగించుకోవాలన్నారు. లబ్దిదారులు విచారణకు హాజరు కాక పోతే పట్టాలు రద్దు చేసి... వేరే వారికి ఇస్తామన్నారు. ప్రజలు ఇది గమనించాలని ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి కోరుకున్నారు. ఇక పురపాలక అభివృద్ధికి రూ. 2.20కోట్లు, తొట్టంబేడు అభివృద్ధికి రూ. 1.05 కోట్లు తుడా మంజూరు చేసిందన్నారు. ఈ నిధులతో అభివృద్ధి పనులు చేస్తామన్నారు. కాగా తుఫాను సందర్భంగా కూటమి ప్రభుత్వం చేసిన సేవలను ఆయన కొనియాడారు. కార్యక్రమంలో కమిషనరు భవానీ ప్రసాద్, పురపాలక అధికారులు పాల్గొన్నారు.

వికలాంగ పింఛనుదారులపై రాజకీయ వేధింపులు తగదు

ఐరాల పోలీసులకు ఫిర్యాదు చేసిన ఏపీ వికలాంగుల సంఘాల జేఏసీ నేతలు

విశాలాంధ్ర-పూతలపట్టు: పూతలపట్టు నియోజకవర్గం ఐరాల మండలం, వికలాంగుల పింఛను దారులపై రాజకీయ వేధింపులు తగదని ఏపీ వికలాంగుల సంఘాల ఐక్య కార్యాచరణ సమితి జేఏసీ నేతలు ఆవేదన వ్యక్తం చేశారు. వికలాంగుల పింఛన్ దారులపై వేధింపులను నిరసిస్తూ జేఏసీ రాష్ట్ర అధ్యక్షులు కొణతం చంద్రశేఖర్, రాష్ట్ర ఉపాధ్యక్షులు మురళి, ఉమ్మడి చిత్తూరు జిల్లా అధ్యక్షురాలు సుమతి, లీలాపతి నాయుడు, తదితరులు బాధిత వికలాంగులతో కలిసి ఐరాల ఎంపీడీవో కార్యాలయం ఎదుట నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా జేఏసీ రాష్ట్ర అధ్యక్షులు కొణతం చంద్రశేఖర్, ఉపాధ్యక్షుడు మురళి మాట్లాడుతూ మండలంలోని ఐరాల పంచాయతీ, గోవింద రెడ్డి పల్లి గ్రామానికి చెందిన వరదరాజులు రెడ్డి, గోవిందమ్మ, చిన్నరాజుల రెడ్డి, నాగరత్నమ్మ, తులసమ్మ, చిట్టి బాబు, అను ఆరుగురు వికలాంగుల పింఛన్లపై అదే గ్రామానికి చెందిన ఎవి రంజిత్, అనే వ్యక్తి తన రాజకీయ ఆదిపత్యం కోసం తన అనుచరులతో కలిసి ప్రభుత్వ అధికారులకు తప్పుడు ఆరోపణలతో ఫిర్యాదు చేసి పలుమార్లు విచారణ పేరుతో వేధింపులకు గురిచేస్తున్నారని బాధిత వికలాంగులు జేఏసీ నాయకులకు తెలిపారన్నారు. వీరు ఇదివరకే రీ వెరిఫికేషన్ చేయించుకుని కొత్త సదరం సర్టిఫికెట్ ను కూడా పొందడం జరిగిందన్నారు. ఐనప్పటికి వీరి పింఛన్లు తొలగించడమే లక్ష్యంగా చేసుకుని తప్పుడు ఫిర్యాదులతో వేధింపులకు గురి చేయడం సబబు కాదన్నారు. అనంతరం ఎ వి రంజిత్ అతని అనుచరుల పై పోలీసులకు జేఏసీ నేతలు లిఖిత పూర్వకంగా ఫిర్యాదు చేయడం జరిగిందని వారు తెలిపారు. విచారణ పేరుతో వేధిస్తున్న ప్రభుత్వ అధికారులపై ఏపీ లోకాయుక్తకు ఫిర్యాదు చేయనున్నట్లు జేఏసీ నేతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జేఏసీ సభ్యులు ఏకాంబరం, ప్రసాద్, కవిత, బాగ్యలక్ష్మీ, గోవింద గౌడ్, నారాయణ రెడ్డి, భూపతి, బాధిత వికలాంగులు పాల్గొన్నారు.

వరద ప్రభావ ప్రాంతాల్లో ఆహార పొట్లాలు పంపిణీ చేసిన టిడిపి జనసేన నాయకులు

విశాలాంధ్ర-వెంకటగిరి: శాసనసభ్యులు కురుగొండ్ల రామకృష్ణ ఆదేశాల మేరకు మొంథా తుపాన్ వల్ల వెంకటగిరి పట్టణంలోనీ లోతట్టు ప్రాంతాలను పరిశీలించి వారికీ భోజన పాకెట్లు వెంకటగిరి పట్టణ కూటమి నాయకులు అందజేశారు. పట్టణ అధ్యక్షులు, కాలేజీలో అవ్వారు సత్యనారాయణ ఛైర్మెన్, పునుగొటి విశ్వనాథం రాష్ట్ర చేనేత డైరెక్టర్ శ్రీరామదాసు గంగాధరం, తిరుపతి పార్లమెంట్ కార్యనిర్వాహక కార్యదర్శి, పునుగులు రాజేశ్వరరావు రాష్ట్ర, నియోజకవర్గ అనుబంధం కమిటీ సభ్యులు, దొంతు వెంకట మునిరత్నం మాజీ పట్టణ అధ్యక్షుడు మంకు ఆనంద్ జనసేన నాయకురాలు వీర మహిళ అధ్యక్షురాలు చామంతి రాధమ్మ జనసేన పట్టణ అధ్యక్షులు రామారావు అనిల్ కుమార్ ఏఎంసి డైరెక్టర్ కోన రవిశంకర్ జనసేన నాయకులు మోహన్ పట్టణ జనసేన అధ్యక్షులు, జనసేన నాయకులు, కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

విశ్వకర్మ యోజన లబ్ధిదారులకు కుట్టు మిషన్లు పంపిణీ

విశాలాంధ్ర-సత్యవేడు: ప్రధానమంత్రి విశ్వకర్మ యోజన లబ్ధిదారులకు ఉచితంగా టైలరింగ్ మిషన్లను పంపిణీ చేశారు. బుధవారం సత్యవేడు తంతితాపాల శాఖ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో ప్రధాన తపాలా శాఖ అధికారి మనోహర్ విశ్వకర్మ యోజన లబ్ధిదారులు జాఫర్ హుస్సేన్కు టైలరింగ్ మిషన్ సంబంధించిన విడిభాగాలు, వస్తుసామాగ్రిని అందించారు. స్వయం ఉపాధి అవకాశాలను పెంచాలన్న ఉద్దేశంతో ప్రధానమంత్రి విశ్వకర్మ యోజన పథకంలో నాలుగు నెలల క్రితం స్థానిక దాసుడిగ్రీ కళాశాలలో సంబంధిత ఏజెన్సీ టైలరింగ్పై లబ్ధిదారులకు శిక్షణ ఇవ్వడం జరిగింది.ఈ నేపథ్యంలో శిక్షణ తీసుకున్న లబ్ధిదారులకు శిక్షణ కాలంలో 3000 రూపాయలను లబ్ధిదారుల బ్యాంకు ఖాతాలోకి కేంద్ర ప్రభుత్వం జమ చేసింది.ఈ నేపథ్యంలో శిక్షణ తీసుకున్న లబ్ధిదారులందరికీ ప్రస్తుతం ఉచితంగా టైలరింగ్ మిషన్లను అందించింది. ఇందులో భాగంగా 15 వేల రూపాయలు విలువచేసే టైలరింగ్ మిషన్, మోటారు, ఐరన్ బాక్స్, టేబుల్, నూలు ఉంట తదితర వస్తు సామగ్రిని కూడా లబ్ధిదారులకు పంపిణీ చేసిన వాటిలో ఉన్నాయి. విశ్వకర్మ యోజన పథకంలో మండలంలో 70 మంది లబ్ధిదారులకు కుట్టు మిషన్లు ఉచితంగా అందించారు. తంతి తపాలా శాఖలో గత రెండు రోజులుగా కుట్టు మిషన్లు పంపిణీ కొనసాగుతోంది. ఈ కార్యక్రమంలో తపాలా శాఖ సిబ్బంది వరదరాజులు, నరేంద్ర పలువురు లబ్ధిదారులు పాల్గొన్నారు.

తుపాను ప్రభావంతో రహదారులు ధ్వంసం

విశాలాంధ్ర-వెంకటగిరి: మొంథా తుఫాన్ ప్రభావం కారణంగా వెంకటగిరి మండల పరిధిలోని పలు రహదారులు తీవ్రంగా దెబ్బతిన్నాయి. ఈ పరిస్థితిని ప్రత్యక్షంగా పరిశీలించేందుకు ఎమ్మెల్యే కురుగొండ్ల రామకృష్ణ ఆదేశాల మేరకు, మండల పార్టీ అధ్యక్షులు పప్పు చంద్రమౌళి రెడ్డి ఆధ్వర్యంలో బృందం మంగళవారం పలు ప్రాంతాలను సందర్శించింది. మొదటగా పాలకొండ సత్రం వరవ కాలువ సమీపంలోని టీబీ పల్లి రహదారిని పరిశీలించారు. వరద నీరు ఎక్కువగా రావడంతో రహదారి పూర్తిగా అద్దోనస్థితికి చేరిందని, తక్షణమే మరమ్మతు పనులు చేపట్టాల్సిన అవసరముందని చంద్రమౌళి రెడ్డి తెలిపారు. తదుపరి పాలెంకోట కల్వర్టును పరిశీలించి, డ్యామ్‌లోని వరద నీటి స్థితిగతులను సమీక్షించారు. డ్యామ్ గేట్ల వద్ద వాల్వులు తుప్పు పట్టి పనిచేయకుండా స్టక్ అయినట్లు గుర్తించడంతో, వెంటనే మరమ్మతులు చేయాలని ఇరిగేషన్ అధికారులకు సూచించారు. ఈ పరిశీలనలో ఏఎంసీ చైర్మన్ పునుగొటి విశ్వనాథం, పట్టణ అధ్యక్షులు అవ్వారు సత్యనారాయణ, ఏఎంసీ వైస్ చైర్మన్ సూరి, లాలాపేట సొసైటీ అధ్యక్షులు గొల్లగుంట వెంకటముని, యాతులూరి సొసైటీ అధ్యక్షులు గుత్తికొండ బాబురావు, యూనిట్ ఇంచార్జ్ చాట్ల రాజా, ఆయకట్ట అధ్యక్షులు శ్రీనివాసులు, మండల తెలుగుయువత అధ్యక్షులు పి.ఎం. శివనారాయణ, బూత్ కన్వీనర్ చాట శేఖర్, అక్కుపల్లి వెంకటేశ్వర్లు, తిరుపతి పార్లమెంట్ అధికార ప్రతినిధి ఆవుల మురళి, పాలెంకోట ఆయకట్ట అధ్యక్షులు ముదిముక్కుల దనయ్య, పలు పార్టీ నాయకులు, రైతులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

జనసేన ప్రధాన కార్యదర్శిని కలిసిన కృష్ణయ్య

విశాలాంధ్ర-వెంకటగిరి: జనసేన పార్టీ ప్రధాన కార్యదర్శి మరియు చైర్మన్ తమ్మిరెడ్డి శివశంకర్ ని మంగళగిరి లో సార్ ఆఫీసు నందు మర్యాదపూర్వకంగా కలిసి జనసేన పార్టీ వెంకటగిరి నియోజకవర్గ పరిస్థితిమరియు జిల్లా పరిస్థితుల గురించి సార్ కి తెలపడం అయినది అందుకు సారు త్వరలోనే జిల్లాకి వచ్చి నేరుగా అందరి అభిప్రాయము తీసుకుంటానని చెప్పడం అయినది అందుకు ఆయనకి అభినందనలు తెలియజేశారు.

కిశోర బాలికల సంరక్షణ సమాజ శ్రేయస్సుకు పునాది

విశాలాంధ్ర-పాకాల: కిషోర బాలికల సంరక్షణ సమాజ శ్రేయస్సుకు పునాది అని మొగరాల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు సుమలత తెలిపారు. బుధవారం పాకాల మండలంలోని మగరాల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బాలికాభివృద్ధి కోసం ప్రభుత్వం చేపట్టిన కిశోర బాలిక కార్యక్రమంపై అవగాహన కార్యక్రమా న్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయురాలు సుమలత కిశోర బాలిక'తో పాటు ప్రభుత్వం అమలు చేస్తున్న మరికొన్ని పథకాలైన కిశోర శక్తి యోజన, కిశోర వికాసం, సబల మొదలగు వాటి గురించి వివరించారు. కిశోర బాలిక దశ లో బాలికల శారీరక మార్పులలో ఎదుగుదల వేగంగా ఉంటుందని అనేక ఆరోగ్య పరమైన సవాళ్లను ఎదుర్కొం టారన్నారు. తదుపరి ప్రభుత్వం సరఫరా చేసిన ఋతు క్రమం అవగాహనపై సచిత్ర కథనంతో కూడిన 'ముద్ద మందారం' పుస్తకాన్ని పరిచయంచేసి, బాలికలకు అందజే శారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు నీరజ, ఆదికేశవులు, విమలా విక్టోరియా, రామమూర్తి, విద్యార్థులు పాల్గొన్నారు.

ఒకే గ్రామంలో రెండు గుళ్ళు నిర్మాణం

విశాలాంధ్ర-చౌడేపల్లి: చౌడేపల్లి మండలం, గడ్డంవారిపల్లి గ్రామ పంచాయతీ, గడ్డం వారిపల్లిలో ఒకే కులా నికి చెందిన గ్రామస్తు లు రెండు గ్రూపులుగా చేరి బోయకొండ గంగమ్మ దేవస్థానం ను రెండుగా నిర్మాణాలు చేస్తున్నారు. ఈ విషయమై గ్రామంలో రెండు మూడు సార్లు వివాదాలు జరిగాయి. ఈ నేపథ్యంలో రెండు వర్గాలు పరస్పరం ఒకరి పైన ఒకరు కేసులు కూడా నమోదు చేసుకున్నారు. అయితే ఈ సమస్యను ఒక వర్గంవారు జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకుని వెళ్లగా జిల్లా కలెక్టర్ వారు చౌడేపల్లి తహసీల్దార్, చౌడేపల్లి పోలీస్ వారు గ్రామస్తుల సమక్షంలో విచారణ చేసి రెండుగుళ్ళు నిర్మాణం చేసుకోవడా నికి రెండు వర్గాలు ఒప్పుకున్నారు. వారివారి ఆలయనిర్మాణం వారు చేసుకొని, పూజలు చేసుకుంటామని తెలియజేశారు.

సీఎం రిలీఫ్ ఫండ్ అందించిన శంకర్ రెడ్డి

విశాలాంధ్ర-వరదయ్యపాలెం: సత్యవేడు నియోజ కవర్గం వరదయ్య పాలెం మండలా నికి చెందిన నిరు పేదలైన వాణి మరియు చంద్రబాబులు తీవ్ర అనారోగ్యానికి గురై ఆస్పత్రుల్లో చికిత్స పొందుతున్నారని సమాచారాన్ని రాష్ట్ర తెలుగు యువత అధికార ప్రతినిధి పవన్ కుమార్ - శంకర్ రెడ్డి కి మరియు సీఎం కార్యాలయానికి సమాచారం ఇవ్వడంతో ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా వారికి చెక్కుల రూపంలో నగదు మంజూరు అవ్వడంతో ఈరోజు వారి కుటుంబ సభ్యులకు చెక్కులు అందించిన శంకర్ రెడ్డి. ఈ సందర్భంగా శంకర్ రెడ్డి మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం మరియు టిడిపి పార్టీ ఎప్పు డు ప్రజలను ఆదుకోవడంలో ముందుంటుందని నియోజక వర్గంలో అర్హులైన ఎవరికి ఎలాంటి సహాయ సహకారాలు ప్రభుత్వం తరఫున పార్టీ తరఫున కావాల్సి ఉన్న తాను ముం దుండి వారికి చేయూతను అందిస్తానని... ప్రజల ఆరోగ్యం పట్ల ప్రభుత్వం ప్రత్యేక చొరవ చూపుతోందని తెలిపారు.

కమర్షియల్ టాక్స్ జాయింట్ కమిషనర్‌పై కేసు నమోదు చేయాలి

సిపిఐ చిత్తూరు జిల్లా కార్యదర్శి ఎస్. నాగరాజు డిమాండ్

విశాలాంధ్ర-చిత్తూరు: జిల్లా కేంద్రమైన చిత్తూరులోని కమర్షియల్ టాక్స్ కార్యాలయంలో జాయింట్ కమిషనర్‌గా ఉన్న రవీంద్రనాథ్ రెడ్డి తన కార్యాలయంలో పనిచేస్తున్న సిబ్బందిని వేధించడమే కాకుండా, అసభ్య పదజాలంతో బూతులు మాట్లాడుతూ కులం పేరుతో దూషించిన రవీంద్ర రెడ్డిని పై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేసి అరెస్ట్ చేయాలని భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ చిత్తూరు జిల్లా కార్యదర్శి ఎస్ నాగరాజు డిమాండ్ చేశారు. లేనిపక్షంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని ఆయన ఒక ప్రకటనలో తెలిపారు.

లంచం ఇవ్వడం, తీసుకోవడం నేరం

విశాలాంధ్ర-కుప్పం: ద్రావిడ విశ్వవిద్యాలయంలో జాతీయ సేవ పథకం ఆధ్వర్యాన ప్రభుత్వం చేపట్టిన లంచం తీసుకొని పని చేయడం నేరం అనేదానిపై అవగాహన కార్యక్రమం ఘనంగా నిర్వ హించారు. వికసిత భారత దేశాభివృద్ధిలో భాగంగా లంచం ఇవ్వడం, తీసుకోవడం నేరమని తెలియజేశారు. లంచం తీసుకొని పనిచేయడమన్నది నేరమని, అవినీతి చర్య అన్నారు. ఏదైనా ఆశించి పనిచేసేచోట అభివృద్ధి కుంటుపడు తుందని, లంచం తీసుకొని పనిచేయడంలో వున్న నష్టాలను విద్యార్థులకు కో ఆర్డినేటర్ ఇంచార్జ్, ఇ.హర్షవర్ధన్ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు, ఎన్. ఎస్.ఎస్. ప్రోగ్రామ్ ఆఫీసర్సు ఇ.హర్షవర్ధన్, డా. టి.వెంకటస్వామి, డా. ఎస్.హేమలత, డా. వి.సరస్వతి, డా. మారియప్పన్, డా. జి.శైలమ్మ తదితరులు పాల్గొన్నారు.

రహదారి ప్రమాదాల నివారణకు సూచనలు

విశాలాంధ్ర-చంద్రగిరి: తిరుపతి జిల్లా ఎస్పి సుబ్బరాయుడు ఉత్తర్వులు మేరకు చంద్రగిరి సబ్ డివిజనల్ పోలీస్ అధికారి బేతపూడి ప్రసాద్ మరియు సర్కిల్ ఇన్స్పెక్టర్ ఎం. సురేష్ కుమార్ రహదారి ప్రమాదాలు నియంత్రణ కు చేపట్టాల్సిన చర్యలపై ఎన్‌హెచ్ఎఐ సిబ్బందికి పలు సూచనలు చేశారు. రహదారి ప్రధానంగా జాతీయ రహదారిపై ప్రమాదాలు నివారణకు తమ సిబ్బంది ఎస్ఐ లు అనిత, రవీంద్ర నాయక్, మురళి మోహన్ తో కలిసి వారు నేషనల్ హైవే అథారిటీ అధికారులు, సిబ్బందికి సూచనలు సలహాలు ఇచ్చారు. హైవే అథారిటీస్ అధికారులు మరియు సిబ్బందితో మాట్లాడి, హైవే యందు ఆక్సిడెంట్లు జరగకుండా ఉండేందుకు హైవే అథారిటీ చేపట్టాల్సిన జాగ్రత్తలు గురించి వివరించారు. రాత్రి వేళల్లో హోటల్స్, డాబాలు ముందర రోడ్డుపై వాహనాలు నిలపకుండా పెట్రోలింగ్ నిర్వహించాలని తెలిపారు. అవసరమైన ప్రదేశాలలో రేడియమ్ స్టిక్కర్లు ఏర్పాటు చేయాలని అలాగే మలుపుల వద్ద హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. అనుకోకుండా ఏదైనా ప్రమాదం జరిగితే వెంటనే పోలీసులకు సమాచారం ఇచ్చి తమ అంబులెన్స్ ద్వారా ఆసుపత్రికి చేర్చాలన్నారు. హైవే అతారిటీస్ సిబ్బంది తొందరలో సమస్యలను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ప్రమాదాలు నివారణకు పోలీసులకు సహకరించాలని సిఐ సురేష్ కుమార్ కోరారు.

చేనేత కుటుంబాలను ఆదుకోవాలి

విశాలాంధ్ర-వెంకటగిరి: వెంకటగిరి నియోజకవర్గ చేనేత విభాగం అధ్యక్షుడు 4వ వార్డ్ కౌన్సిలర్ నారాయణ గడిమాండ్.. మొందా తుఫాన్ ధాటికి తిరుపతి జిల్లా వెంకటగిరి పట్టణం లోని చేనేత కార్మికుల మగ్గం గుంతల్లో నీళ్ళు వచ్చిన విషయం తెలుసుకున్న నారాయణ బుధవారం కాలనీ ఏరియాలో 16వ వార్డు కౌన్సిలర్ ధనియాల రాధమ్మ 1వ వార్డు కౌన్సిలర్ పేనేటి సుబ్బారావు తో కలిసి మగ్గం గుంతల్లో నీళ్ళు వచ్చిన చేనేత మగ్గాలను పరిశీలించారు. ఈ సందర్భంగా కొందరు మగ్గం గుంతల్లోకి వచ్చిన నీళ్లను మోటార్లు పెట్టి తోడుతున్న దృశ్యం చూసి చలించిపోయారు. జిల్లా హ్యాండ్ లూమ్ తో ఫోన్ లో మాట్లాడి త్వరగా ఎన్యూమరేషన్ చేసి చేనేత లకు జరిగిన నష్టాన్ని వెంటనే ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లమని తెలిపారు. ప్రభుత్వం వెంటనే ప్రతి చేనేత కుటుంబానికి రూ.50 వేలు ఆర్థిక సహాయం అందించాలి అలాగే ప్రతి కుటుంబానికి బియ్యం ఇవ్వాలి అలాగే కూటమి ప్రభుత్వ హామీ మేరకు 200 యూనిట్ల ఉచిత కరెంటు ఇవ్వాలని డిమాండ్ చేశారు.

పరిశుభ్రతపై అవగాహన

విశాలాంధ్ర-కుప్పం: గ్రామాలలో పరిశుభ్రతపై ప్రతి ఇంటికి అవగాహన కల్పించి, తడి చెత్త మరియు పొడి చెత్తను ప్రతిరోజు ఎలక్ట్రికల్ ఆటోలకు అందించాలని ప్రజలకు ఎంపిడిఒ ఎపిఆర్ కుమార్ తెలిపారు. మండలములోని ప్రతి గ్రామాన్ని స్వచ్ఛ గ్రామాలుగా తీర్చిదిద్ది, స్వచ్ఛ సాధనే లక్ష్యంగా పనిచేయడం జరుగుతుందని, ఇందులో భాగంగా మండలంలో 23 ఎలక్ట్రికల్ ఆటోలు, 10 ట్రైసైకిళ్ళు మరియు 59 మంది క్లాప్ మిత్రాలు ప్రతిరోజు ఇంటింటికి వెళ్ళి చెత్త సేకరణ చేసి, ఆ చెత్తను ఎస్.డబ్ల్యూ.పి.సి షెడ్లకు తరలించి సేంద్రియ ఎరువులుగా తయారు చేయుటకు చర్యలు చేపట్టినట్లు శాంతిపురం ఎంపిడిఒ ఎపిఆర్ కుమార్ తెలిపారు. కనుక ఇకపై సి ఆర్ పి (క్లస్టర్ రిసోర్స్ పర్సన్)లు ప్రతి గ్రామము నందు పర్యటించి, బాధ్యతగా పనిచేసే, గ్రామాలను పరిశుభ్రంగా ఉంచేందుకు, అవగాహన కల్పించి తద్వారా అంటువ్యాధులు ప్రబలకుండా చేసి, పరిసరములు పరిశుభ్రముగా వుంచి, స్వచ్ఛ శాంతీపురం సాధనకు కృషి చేయాలని ఎంపిడిఒ ఎపిఆర్ కుమా తెలిపారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఎంపిడిఒ ఈశ్వరన్, డిపిఆర్ ఆంజనేయులు, ఎంసిఒ వాసు పాల్గొనారు.

నీవానది మార్గంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

విశాలాంధ్ర-పూతలపట్టు: ఐరాల మండలం గుడిపల్లి వద్ద ప్రవహిస్తూ ఉన్న నీవా నదిలో అధికంగా నీరు ప్రవహించడంతో గుడిపల్లి, కొత్తపల్లి, తోటవారిపల్లె, ఆంధ్ర వారి పల్లి, తదితర గ్రామాల నుండి నిత్యం ప్రజలు చిత్తూరు పాటూరు సంత గేటుకు ఏదో ఒక పని పైన వెళ్లడానికి ఇదొక్కటే మార్గం. వర్షాలకు నీరు అధికంగా రావడంతో ప్రమాదాలు జరుగుతాయని తెలుసుకున్న ఇన్చార్జ్ ఎస్ఐ వెంకటేశ్వర్లు, సిబ్బంది, పంచాయతీ అధికారులు అప్రమత్తమై నీవానది మార్గంలో వెళ్లకుండా ప్రజలను అప్రమత్తం చేశారు. పోలీసులు పంచాయతీ అధికారులు ప్రమాద హెచ్చరిక సూచిక బోర్డులను ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ సెక్రటరీ నిర్మలాదేవి, జూనియర్ అసిస్టెంట్ జయరామయ్య, వీఆర్వో శకుంతల, వీఆర్ఏలు, సచివాలయం సిబ్బంది, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

16వ వార్డులో కోటి సంతకాల సేకరణ

విశాలాంధ్ర-వెంకటగిరి: ప్రభుత్వ మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధినేత వైయస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాలతో నియోజకవర్గ సమన్వయకర్త నేదురుమల్లి రామ్కుమార్ రెడ్డి సూచనలతో 16వ వార్డు కౌన్సిలర్ ధనియాల రాధమ్మ ఆధ్వర్యంలో బుధవారం 'కోటి సంతకాల సేకరణ' కార్యక్రమం చేపట్టారు. లిప్తా ఉద్యమానికి మున్సిపాలిటీలోని 16వ వార్డు ప్రజల నుంచి అనూహ్య స్పందన వస్తుందని, మేధావులు, సామాజిక కార్యకర్తలు, ప్రజాసంఘాల నాయకులుతో పాటుపార్టీలకు అతీతంగా అన్ని వర్గాల ప్రజల నుంచి సంతకాలు సేకరిస్తూ మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణ వల్ల కలిగే నష్టాలను ఆమె వివరించారు. లిముఖ్యంగా విద్యార్థులు, యువత చంద్రబాబు వైఖరికి నిరసనగా సంతకం చేయడం మంచి పరిణామమని తెలియజేశారు.

ఆలయాల సందర్శనకు ప్రత్యేక బస్సు

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: కార్తీక మాసం పురస్కరించుకుని ఆలయాల సందర్శనకు ప్రత్యేక బస్సు ఏర్పాటు చేసినట్లు శ్రీకాళహస్తి అర్బన్ డిపో మేనేజరు బుదవారం ఓ ప్రకటనలో తెలిపారు. నవంబరు 3, 10, 17వ తేదీలలో ఉదయం 5గంటలకు శ్రీకాళహస్తి బస్టాండు నుంచి గుడిమల్లం, అప్పలాయ గుంట, వకులమాత ఆలయం, ముక్కోటి, తలకోనకు వెళ్లి తిరిగి సాయంత్రం 5 గంటలకు డిపోకు చేరుకుంటుందన్నారు. దాన పోను రూ.450 మాత్రమే అని తెలిపారు. అక్కడ దీపారాధన చేసుకునే అవకాశం కూడా ఉందన్నారు. ఇక ప్రతి నెలపౌర్ణమికి శ్రీకాళహస్తి నుంచి తిరువణామలైకు విరవిగా అల్లా డీలక్స్ బస్సులు బయలుదేరుతున్నట్లు తెలిపారు. పోవడానికి రూ.420గా నిర్ణయించినట్లు తెలిపారు. సంబంధిత ఆన్లైన్లో కానీ, బస్టాండులోని రిజర్వేషన్ కౌంటర్ వద్ద టిక్కెట్లను బుక్ చేసుకోవచ్చున్నారు. మరన్ని వివరాలకు 7383880178, 7282881715 ఫోన్ నెంబర్లను సంప్రదించవచ్చున్నారు.

నష్టపోయిన వీధి వ్యాపారులను ప్రభుత్వం ఆదుకోవాలి

విశాలాంధ్ర-వెంకటగిరి: నాలుగు రోజులుగా కురుస్తున్న వర్షాలు మరియు మొందా తుపాన్ వల్ల మంగళవారం ఉదయం నుంచి యెడ తెరిపి వర్షం కురుస్తున్న కారణంగా చిరు వ్యాపారస్తులు, పండ్లు వ్యాపారాస్తులు బోణిలు లేక అసలు ప్రజలు రోడ్డు పైన కనిపించడం లేదు వేల రూపాయలు పండ్లు కొనుగోలు చేసి వ్యాపారం లేక పండ్లు వర్షముకు పాడైపోయి చెత్తలో పోస్తున్నారు కనీసం 120 మంది వ్యాపారాస్తులు నష్టపోయినారు ఈ వ్యాపారాలు లేక నష్టపోయిన వ్యాపారులకు గవర్నమెంట్ ఆదుకోవాలని వెంకటగిరి వీధి విక్రయదారుల ప్రెసిడెంట్,. నరసింహులు, సెక్రటరీ మునీంద్ర డిమాండ్ చేస్తున్నారు.

650 మంది పేదలకు ఆహారం పంపిణీ

విశాలాంధ్ర-చిల్లకూరు: జిందాల్ పవర్ లిమిటెడ్ సింహపురి యూనిట్ ఆధ్వర్యంలో తుఫాన్ ప్రభావంతో కురుస్తున్న భారీ వర్షాలకు ఇబ్బందులు పడుతున్న లింగవరం, గోనుగుంట, తీగపాళెం, పల్లెవానిదిబ్బ, తమ్మిన పట్నం మెయిన్ మరియు హరిజనవాడలలో షుమారు 650 మంది గ్రామస్తులకు ఆహారం పంపిణీ చేశారు. జిందాల్ పరిశ్రమ యాజమాన్యం తరపున మానవవనరుల విభాగం అధిపతి విల్సన్ మాట్లాడుతూ తుపాను కారణంగా ఏర్పడిన పరిస్థితులలో, తీరప్రాంత గ్రామాల ప్రజలకు పరిశ్రమ వైపునుండి ఆహారం పంపిణీ చేయడం తమ కనీస భాధ్యత అని అన్నారు. సామాజిక భాధ్యత లో భాగంగా పలు కార్యక్రమాలను స్థానిక తీరప్రాంత వాసులకు చేసిన విషయం గుర్తుచేసారు. భవిష్యత్తు లోకూడా తమవంతు సేవలను అందచేయడం జరుగుతుంది అని వివరించారు. స్థానిక పెద్దలు, గ్రామ నాయకులు, పరిశ్రమ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

వృద్ధులు, వికలాంగులకు చలికోట్లు పంపిణీ

విశాలాంధ్ర-కుప్పం: కుప్పం సమాచారం సొసైటీ సభ్యుడు అర్షాన్ జన్మదినం సందర్భంగా కుప్పం పట్టణంలో రోడ్డు పక్కన ఉంటున్న వృద్ధులకు, వికలాంగులకు చలికోట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సొసైటీ సభ్యులు మాట్లాడుతూ కుప్పం పట్టణంలో చలి తీవ్రత అధికంగా ఉందని ఈ సందర్భంగా వృద్ధులకు, వికలాంగులకు చలికోట్లు పంపిణీ చేశామన్నారు. రానున్న రోజుల్లో మరి కొంతమందికి పంపిణీ చేయనున్నట్లు తెలిపారు. పేదలకు సేవ చేయడం, సహకరించడంలో కలిగే సంతృప్తి కంటే గొప్పది ఏదీ లేదని, ప్రతి ఏటా శీతాకాలంలో వృద్ధులకు దుప్పట్లు, చలి దుస్తులను పంపిణీ చేస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో రాజు వేలు, చంద్ర, మతీన్, గని, సురేష్, లాలు, ఖలీమ్, ఇస్మాయిల్, ప్రవీణ్, సోము, అజీమ్, యారబ్, గురు స్వామి, ప్రవీణ్, రామ్మూర్తి తదితరులు పాల్గొన్నారు.

తమ్మినపట్నం గిరిజనులకు భోజనవసతి

విశాలాంధ్ర-చిల్లకూరు: మోంథా తుఫాను ప్రభావంతో గత మూడురోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు ఇబ్బందులు పడుతున్న తమ్మినపట్నం గిరిజనకాలనీవాసులకు కోదండరామ స్వామి కళ్యాణమండపంలో మూడుపూటలా ఉదయం టిఫిన్, మధ్యాహ్నం మరియు రాత్రి వేళలలో భోజనంతోపాటు వసతి ఏర్పాట్లను తెలుగుదేశం నాయకులు కోట సతీష్ యాదవ్ ఆధ్వర్యంలో చేసారు. గిరిజనులకు ఎలాంటి అసౌకర్యం కలుగకుండా మత్స్యకారుల నాయకులు భక్తాని రామయ్య , తిరుపతి పార్లమెంట్ మత్ససెల్ కార్యనిర్వాహక కార్యదర్శి మేకల వెంకయ్య, నాయకులు ప్రసన్న తదితరులు దగ్గర ఉండి అన్ని చర్యలు తీసుకున్నారు. గిరిజనులు తమకు సాయంచేసిన కోట సతీష్ యాదవ్ తదితరులకు కృతజ్ఞతలు తెలిపారు.

ఆగమోక్తం శ్రీకాళహస్తీశ్వరుని కల్యాణోత్సవం

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: వారణాసిక్షేత్రంలోని కాశీ విశ్వనాథస్వామి ఆలయ ప్రాంగణంలో బుధవారం రాత్రి జ్ఞానప్రసూనాంబ సమేత శ్రీకాళహస్తీశ్వరస్వామి కల్యాణోత్సవం జరిగింది. ముందగా స్వామి అమ్మవార్లకు అభిషేకాలు నిర్వహించారు. అనంతరం వధూవరులుగా తీర్చిదిద్దారు. వేదమంత్రోచ్ఛరణలు, మంగళవాయిద్యాల నడుమ స్వామి అమ్మవార్ల కల్యాణం జరిగింది. భక్తులు పెద్దసంఖ్యలో పాల్గొని మొక్కులుచెల్లించుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ పర్యవేక్షకులు విజయసారథి, వేదపండితులు త్రినాథస్వామి, మారుతీరామ్, సతీష్, రమేష్, జూనియర్ అసిస్టెంట్ మహేష్‌రెడ్డి పాల్గొన్నారు.

యస్వీయూలో ప్రత్యేక ఫీజు సీట్లకు అడ్మిషన్లు

విశాలాంధ్ర-తిరుపతి: శ్రీ వేంకటేశ్వర విశ్వవిద్యాలయంలోని ఇంజనీరింగ్ లో యం.టెక్ కోర్స్(కెమికల్, సివిల్, కంప్యూటర్, ఎలక్ట్రికల్, కమ్యూనికేషన్స్, మెకానికల్, ఇంజనీరింగ్), యస్వీయూ ఫార్మసీ కళాశాలలో యం.ఫార్మసీ, బి.ఫార్మసీ కోర్సులలో ప్రత్యేక ఫీజు చెల్లింపు సీట్లలో, చేరదలచిన విద్యార్థులు వెంటనే (30/10/2025 నుంచి) డైరెక్టరేట్ ఆఫ్ అడ్మిషన్లను సంప్రదించవలసిందిగా యూనివర్సిటీ రిజిస్ట్రార్ ఆచార్య భూపతి నాయుడు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కేటగిరీ క్రింద యం.టెక్ చేరడానికి గేట్- 2025 మొదటి ప్రాధాన్యత,, ఏ.పి పి.జి ఈసెట్ -2025 రెండవ ప్రాధాన్యత, కేవలం బి.టెక్ వారికి చివరి ప్రాధాన్యత అడ్మిషన్లలో ఇవ్వబడుతుందని వారు చెప్పారు. అలాగే యం. ఫార్మసీ కోర్సుల్లో చేరడానికి జీ ప్యాట్-2025 వారికి మొదటి ప్రాధాన్యత, ఏ.పీ పి.జి ఈసెట్ -2025 రాసిన వారికి రెండవ ప్రాధాన్యత, కేవలం బి. ఫార్మసీ ఉన్నవారికి చివరి ప్రాధాన్యత ఇవ్వబడుతుందన్నారు. అదేవిధంగా బి.ఫార్మసీలో చేరడానికి ఈ. ఏ.పి.సెట్ -2025 రాసిన వారికి మొదటి ప్రాధాన్యత, కేవలం ఇంటర్మీడియట్ (ఎంపీసీ, బైపీసీ) చదివిన వారికి చివరి ప్రాధాన్యత ఇవ్వబడుతుందని తెలిపారు. యం.టెక్ కోర్స్ కు ప్రత్యేక ఫీజు సంవత్సరానికి 1,45,170 రూపాయలు యం.ఫార్మసీ కోర్సుకు ప్రత్యేక ఫీజు సంవత్సరానికి 1,53,940 రూపాయలు, బి.ఫార్మసీ కోర్సు కు ప్రత్యేక ఫీజు సంవత్సరానికి 81000రూపాయలు చెల్లించవలసి ఉంటుందని వారు తెలిపారు. www.svuniversity.edu.in/doa వెబ్సైట్ చూడవచ్చని తెలియజేశారు. ఈ అడ్మిషన్ ప్రక్రియ శ్రీ వేంకటేశ్వర విశ్వవిద్యాలయ డైరెక్టరేట్ ఆఫ్ అడ్మిషన్స్ చేపడుతుందని తెలిపారు .

డ్రైవర్ చిట్టి కుటుంబానికి ఆర్థికసాయం

విశాలాంధ్ర-వరదయ్యపాలెం: సత్యవేడు నియోజకవర్గం తెలుగుగంగ కాలువ లో అదుపుతప్పి పడిపోయి చనిపోయిన డ్రైవర్ షరీప్(చిట్టి) కుటుంబంకు వరదయ్యపాళెం డ్రైవర్లు, టాక్సీ ఓనర్లు అండగా నిలిచారు. అందరూ కలసి 30,000 రూపాయలు ఆర్థిక సహాయాన్ని చిట్టి కుటుంబానికి అందించారు. తమలో ఒకడిగా తిరుగుతూ అందరి చేత మన్ననలు పొందిన చిట్టి లేని లోటును తీరదని అన్నారు. ఈ కార్యక్రమంలో మురళీ, ఆర్‌కె.శ్రీను, చందు, దయాల్ నాయుడు, ఎర్రమల్లి, మునెయ్య, ఈశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

కాణిపాకం ట్రైనీ ఎస్సైగా తేజస్విని..

విశాలాంధ్ర-పూతలపట్టు: పూతలపట్టు నియోజకవర్గం ఐరాల ఐరాల మండలం కాణిపాకం పిఎస్ కు ట్రైనింగ్ ఎస్సైగా తేజస్విని నియమితులయ్యారు. ఈ మేరకు ఆమె బుధవారం పదవి బాధ్యతలు తీసుకున్నారు. ఆమె మాట్లాడుతూ పదవి బాధ్యతలు తీసుకున్న మొదటి రోజే కాణిపాకంలో సిలిండర్ పేలి మహిళకు తీవ్ర గాయాలైన సంఘటన తమకు మొదటి కేసుగా బాధ్యతగా ఇవ్వడం జరిగింది. కాణిపాకం ఎంతో ప్రాముఖ్యత కలిగిన దేవాలయం అని ఇక్కడనిధులు నిర్వహించడం ఆమెకు ఆనందముగా ఉందని తెలిపారు.

ఆరణియార్ ప్రాజెక్టును పరిశీలించిన కూరపాటి శంకర్ రెడ్డి

విశాలాంధ్ర-పిచ్చాటూరు: పిచ్చాటూరు మండల కేంద్రంలోని ఆరణియార్ ప్రాజెక్టును సత్యవేడు నియోజకవర్గం సమన్వయకర్త కూరపాటి శంకర్ రెడ్డి బుధవారం సందర్శించారు. భారీ వర్షాలకు ప్రాజెక్టు నీటిమట్టం 28.8 అడుగులకు చేరుకోవడం, జలాశయం పై నుండి 400 క్యూసెక్కుల వరద నీరు వస్తున్న నేపథ్యంలో బుధవారం సాయంత్రం 4గంటలకు ఆరణియార్ ప్రాజెక్టు ను పరిశీలించి అధునాతన స్పిల్ వే గేట్లకు,గంగా దేవికి ప్రత్యేక పూజలు నిర్వహించడం జరిగింది. కూరపాటి శంకర్ రెడ్డి మాట్లాడుతూ ప్రాజెక్టులో పూర్తిస్థాయి నీటి నిల్వ స్థాయికు తగిన చర్యలు తీసుకోవాలని సూచించారు. సందర్శకులు ఎటువంటి ఇబ్బందులు పడకుండా చూడడం మన బాధ్యత అని కూరపాటి శంకర్ రెడ్డి తెలిపారు. భారీ వర్షాల కారణంగా జలాశయంలో ప్రస్తుత నీటిమట్టం 28.8 అడుగులు చేరిందని తెలిపారు. ప్రాజెక్టు పూర్తిస్థాయి నీటిమట్టం 31 అడుగులనీ 30 అడుగుల చేరుకున్న తర్వాత దిగువ ప్రాంతాలకు వరద నీటిని విడుదల చేస్తామని చెప్పారు. తిరుపతి పార్లమెంటు ఉపాధ్యక్షుడు కే. సతీష్ నాయుడు, పిచ్చాటూరు మండలం టీడీపీ పార్టీ అధ్యక్షులు తిరుమలరెడ్డి, సురుటపల్లి దేవాదాయ చైర్మన్ పద్మనాభ రాజు, టిడిపి నాయకులు నందగోపాల్, జయచంద్ర నాయుడు, ఏకాంబరం, డేవిడ్, నాగేంద్రబాబు పాల్గొన్నారు.

సిలిండర్ పేలి ఇల్లు ధ్వంసం.. మహిళకు తీవ్ర గాయాలు

విశాలాంధ్ర-పూతలపట్టు: పూతలపట్టు నియోజకవర్గంఐరాల మండలం, కాణిపాకం పంచాయతీ హరిజనవాడలో బుధవారం ఉదయం గ్యాస్ సిలిండర్ పేలిన ఘటన చోటుచేసుకుంది. టీ కాచేందుకు వంటగదిలో స్టవ్ వెలిగించే సమయంలో సిలిండర్ అకస్మాత్తుగా పేలడంతో ఇల్లు ధ్వంసమైంది. ఈ ఘటనలో గృహిణి చిన్న పాపమ్మ తీవ్రంగా గాయపడింది. బట్టలకు నిప్పంటుకోవడంతో ఆమెకు మంట గాయాలు అయ్యాయి. స్థానికులు వెంటనే స్పందించి చిన్న పాపమ్మను చిత్తూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని దర్యాప్తు చేపట్టారు.

పునరావాస కేంద్రంలో మెడికల్ క్యాంపు

విశాలాంధ్ర-పుత్తూరు: నారాయణవనం మండలం వెలుతురు కండ్రిగ గ్రామపంచాయతీ పరిధిలో వర్షాల కారణంగా రిహాబిలిటేషన్ సెంటర్ ను డాక్టర్ దర్శిత్ రాజు మెడికల్ ఆఫీసర్ మెడికల్ క్యాంపు నిర్వహించి అందరికీ కూడా వైద్య పరీక్షలు చేసి చికిత్స అందించడం జరిగింది. వర్షాల కారణంగా వచ్చేటువంటి రుగ్మతలు పట్ల అప్రమత్తంగా ఉండాలని అందరూ కాచి చల్లార్చిన నీటిని త్రాగాలని దోమలు కొట్టకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని తెలియజేశారు. అందరికీ వైద్య పరీక్షలు చేయడము జరిగింది. ప్రతి ఇంటిని సందర్శించి లార్వా మరియు ఫీవర్ సర్వేను ఆశా కార్యకర్తలు ఆరోగ్య కార్యకర్తలు నిర్వహించడం జరిగింది. స్కూలు పిల్లలకు వైద్య పరీక్షలు చికిత్స అందించడం జరిగింది మరియు ఆరోగ్యం అందించడం జరిగింది. డాక్టర్ దర్శిత్ రాజు మెడికల్ ఆఫీసర్ ఫీల్డ్ స్టాఫ్ అందర్నీ అన్ని గ్రామాలలో లార్వా మరియు ఫీవర్ సర్వేను పూర్తి చేయాల్సిందిగా ఆదేశించడం జరిగింది. నీరు నిల్వ ఉన్నచోట ఆయిల్ బాల్స్ వేయాలని దోమల నిర్మూలనకు తీసుకోవాల్సిన చర్యలు అన్నిటిని తీసుకోమని ఫీల్ స్టాప్ కు తెలియజేశారు.

సాహితీ పురస్కారాన్ని అందుకున్న పేటశ్రీ

విశాలాంధ్ర-తిరుపతి: నేడు హైదరాబాదులోని సురవరం ప్రతాపరెడ్డి తెలుగు విశ్వవిద్యాలయం వారి సాహితీ పురస్కారాన్ని ఆచార్య పేట శ్రీనివాసులు రెడ్డి అందుకున్నారు. 'తిరుపతి కథలు' పుస్తకానికి తెలుగు విశ్వవిద్యాలయం సాహితీ పురస్కారాన్ని ప్రకటించిన సంగతి మనకు తెలిసిందే. నేడు హైదరాబాద్ సురవరం ప్రతాపరెడ్డి తెలుగు విశ్వవిద్యాలయం ఎన్టీఆర్ కళామందిర్ లో ఈ పురస్కారాన్ని ఆచార్య పేట శ్రీనివాసులు రెడ్డికి విశ్వవిద్యాలయం వైస్ ఛాన్సలర్ ఆచార్య వెల్దండ నిత్యానందరావు, ముఖ్య అతిథిగా ఆంధ్రప్రదేశ్ పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం వైస్ ఛాన్సలర్ ఆచార్య డి. మునిరత్నం నాయుడు, విశిష్ట అతిథిగా ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం కార్యక్రమ విభాగాధిపతి ఎస్ .రమేష్ సుంకసారి, ఇతర రచయితలు, రచయిత్రులు పాల్గొన్నారు. సాహితీ పురస్కారం బహుమతిగా ఒక్కొక్కరికి 20వేల116 లు అందజేసి సత్కరించారు.

రాష్ట్రస్థాయి థైక్వాండో, క్రికెట్ పోటీలలో వేద కాలేజ్ విద్యార్థి హేమంత్ సాయి ప్రతిభ

విశాలాంధ్ర-పుత్తూరు: పుత్తూరు శ్రీ వేద జూనియర్ కాలేజ్‌కు చెందిన విద్యార్థి కె.హేమంత్ సాయి రాష్ట్ర స్థాయి థైక్వాండో పోటీలలో పాల్గొని ఉత్తమ ప్రతిభ కనబరిచాడు. అంతేకాకుండా, ఆయన క్రికెట్ అండర్ -19 జట్టుకు కెప్టెన్‌గా ఎంపికయ్యారు. రాబోయే నవంబర్ నెలలో రాష్ట్ర స్థాయి క్రికెట్ పోటీలు ప్రారంభం కానున్నాయి. ఈ సందర్భంగా కాలేజ్ కరస్పాండెంట్ బాలసరస్వతి, డైరెక్టర్ వేదవ్యాస్, ప్రిన్సిపాల్ సనత్‌కుమార్, ఖాజాఫీర్ మరియు అధ్యాపకులు హేమంత్ సాయిని అభినందించారు.

చిరుత దాడికి ఆవు మృతి

విశాలాంధ్ర-పూతలపట్టు: ఐరాల మండలం పుత్రమద్ది గ్రామానికి చెందిన మార్కొండయ్య అనే రైతు కు చెందిన ఆవు చిరుత పులి దాడిలో మృతి చెందింది. భాస్కర్ మీడియాతో మాట్లాడుతూ ఆవుల్ని అడవిలో తోలుగా నీళ్ల కోసం వెళ్లిన ఆవును చిరుత పులి దాడి చేసి చంపి తిన్నదని తెలిపారు. తనకు అధికారులు స్పందించి ఆర్థికంగా సహాయం చేయాలని ఆయన ఈ సందర్భంగా అధికారులు కోరారు.

చెవిరెడ్డి హర్షిత్ రెడ్డి పర్యటన

విశాలాంధ్ర-పాకాల: చంద్రగిరి మాజీ శాసన సభ్యులు చెవిరెడ్డి భాస్కరరెడ్డి తనయుడు చెవిరెడ్డి హర్షిత్ రెడ్డి బుధవారం పాకాల మండలంలో పర్యటించారు. పాకాల మండలం, ఉప్పరపల్లి పంచాయతీ, మల్లెల చెరువు హరిజనవాడ చెందిన సుబ్బలక్ష్మి దశ దిన కర్మ క్రియలకు హర్షిత్ రెడ్డి హాజరయ్యారు. అలాగే చెన్ను గారి పల్లికి చెందిన బి.సుబ్బారెడ్డి ఆకస్మిక మరణించడంతో వారి కుటుంబాన్ని పరామర్శించారు. కార్యక్రమంలో ఆయనతో పాటు అనేక మంది వైకాపా నాయకులు పాల్గొన్నారు

జిల్లాలో తుఫాన్‌తో పాక్షికంగా నష్టం

అధికారులు సమర్థవంతంగా విధులు నిర్వహించారు : తుఫాన్ జిల్లా ప్రత్యేక అధికారి గిరీషా

విశాలాంధ్ర - చిత్తూరు: జిల్లాలో తుఫాన్ కారణంగా పాక్షికంగా నష్టం జరిగినట్లు తుఫాన్ జిల్లా ప్రత్యేక అధికారి గిరీషా తెలిపారు. బుధవారం చిత్తూరులో విలేకరులతో మాట్లాడుతూ తుఫాన్ హెచ్చరికల నేపథ్యంలో జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ ఆధ్వర్యంలో జిల్లా అధికార యంత్రాంగం ముందస్తు జాగ్రత్త చర్యలతో భారీగా నష్టాన్ని తగ్గించడం జరిగింది అన్నారు. ఈ విషయంలో జిల్లా అధికార యంత్రాంగం సమర్థవంతంగా పనిచేసినట్లు తెలిపారు. తాను ప్రత్యేక అధికారిగా గంగాధర్ నెల్లూరు నగిరి చిత్తూరు పరిసర ప్రాంతాల్లో చెరువులు కుంటలను ప్రాజెక్టులను పరిశీలించడం జరిగిందన్నారు. కొన్నిచోట్ల కల్వర్టులు, రోడ్లు చెరువులు దెబ్బ తినడంతో యుద్ధ ప్రాతిపదికన రిపేర్లు చేయాలని ఆదేశించడం జరిగిందన్నారు. వరి పంటకు కొంతవరకు నష్టం జరిగిందని చెప్పారు. ఎక్కడ ప్రాణాష్టంగానే ఎక్కువ ఆస్తి నష్టం గాని జరగలేదన్నారు. అన్ని శాఖలు తుఫాన్ కారణంగా జరిగిన నష్టంపై నివేదికలను సిద్ధం చేయాలని ఆదేశించినట్లు చెప్పారు.

సౌర విద్యుత్ ప్లాంట్ పనులు

వేగవంతం

- మోహన్ స్పిన్టెక్స్ సంస్థకు టెండర్ మంజూరు

- పోలిలో 58 ఎకరాల మంజూరు

విశాలాంధ్ర - తిరుపతి కలెక్టరేట్: ప్రధానమంత్రి నరేంద్ర మోదీ 2019 మార్చిలో ప్రారంభించిన 'ప్రధాన్ మంత్రి కుసుమ్ (పీఎం- కుసుమ్)' ఫీడర్ లెవల్ సోలరైజేషన్ పథకం కింద తిరుపతి జిల్లాలో సౌర విద్యుత్ ఉత్పత్తి పనులు వేగవంతంగా కొనసాగుతున్నాయని జిల్లా కలెక్టర్ డా. ఎస్. వెంకటేశ్వర్ తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు ఏపీ ఎస్పీడీసీఎల్ అధికారులు 2024 డిసెంబర్ నెలలో ఈ పథకాన్ని అమలు చేయడం ప్రారంభించారని ఆయన వివరించారు. ఈ పథకం ద్వారా తిరుపతి జిల్లాలో 25 మెగావాట్ల సామర్థ్యంతో సౌర విద్యుత్ ప్లాంట్ ఏర్పాటు చేయాలని నిర్ణయించగా, ఇందుకు సంబంధించి టెండర్లను పిలిచిన అనంతరం ఎం/ఎస్. మోహన్ స్పిన్టెక్స్ ప్రైవేట్. లిమిటెడ్ సంస్థకు ఈ పనులు అప్పగించబడ్డాయని తెలిపారు. సంస్థ అధికారులు ప్లాంట్ ఏర్పాటుకు ముందుగా సర్వే నిర్వహించి, శ్రీకాళహస్తి డివిజన్ పరిధిలోని పోలీ గ్రామంలో 70 ఎకరాలు, మేర్లపాక గ్రామంలో 30 ఎకరాలు, మొత్తం 100 ఎకరాల భూభాగాన్ని అనువుగా గుర్తించారని కలెక్టర్ తెలిపారు. భూమి పరిశీలన అనంతరం పోలీ గ్రామంలో 58 ఎకరాల భూమిని మంజూరు చేసినట్లు వెల్లడించారు. ఈ భూమిలో 16 మెగా వాట్ల సామర్థ్యంతో సౌర ప్లాంట్ ఏర్పాటు చేయడం సాధ్యమని సంస్థ ప్రతినిధులు తెలిపారు. మిగిలిన 12.4 మెగావాట్ల ప్లాంట్ కోసం అవసరమైన స్థల కేటాయింపు ప్రక్రియ కొనసాగుతోందని కలెక్టర్ తెలిపారు.

105వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా జరిగే సెమినార్‌ను

జయప్రదం చేయండి

- తిరుపతిలో కరపత్రాలను విడుదల చేసిన ఏఐటియుసి నాయకులు

విశాలాంధ్ర - తిరుపతి : ఏఐటియుసి ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని ఈనెల 31వ తేదీ శుక్రవారం తిరుపతి బైరాగి పట్టణంలో గల గంధమనేని శివయ్య భవన్‌లో జరిగే21 వ శతాబ్దపు పెట్టుబడిదారీ వ్యవస్థ - కార్మిక వర్గం. సంఘాలు ఎదుర్కొంటున్న సవాళ్లు సెమినార్ను నిర్వహించడం జరుగుతుందని ఈ సందర్భంగా ముద్రించిన కరపత్రాలను తిరుపతి బైరాగి పెట్టడలో గల ఏఐటియుసి జిల్లా కార్యాలయంలో విడుదల చేయడం జరిగిందిఈ సందర్భంగా ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి రాధాకృష్ణ ఏఐటీయూసీ నగర ప్రధాన కార్యదర్శి ఎన్ డి రవిలు మాట్లాడుతూ 1920 అక్టోబర్ 31వ తేదీన ముంబైలో ఏర్పడ్డ ఏఐటీయూసీ ఈ 105 సంవత్సరాల కాలంలో ఏఐటీయూసీ నిర్వహించిన పోరాటాలు సాధించిన విజయాలు ఏ ఐ టి యు సి ప్రస్థానం గురించి ఈ సెమినార్ లో వివరించడం జరుగుతుందని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలు బ్రిటిష్ కాలం నుండి పోరాడి సాధించుకున్న కార్మిక చట్టాలు రద్దుచేసి నాలుగు లేబర్ కోడ్ లు తీసుకురావడం ఈ లేబర్ కోళ్ల వల్ల కార్మిక వర్గానికి ఏ రకమైనటువంటి నష్టం జరుగుతుంది. పారిశ్రామిక అధిపతులకు ఏ రకంగా లాభం చేకూరుతుంది అన్న విషయాలు.. లాభసాటిగా ఉన్న ప్రభుత్వ రంగ సంస్థలను ఇప్పటికే కేంద్రంలో నరేంద్ర మోడీ ప్రభుత్వం ఆదానే అంబానీలకు దోచిపెడుతున్నారని బిఎస్ఎన్ఎల్ ను దివాలా తియ్యించి జియోకు లాభం చేకూర్చాలని అలాగే విద్యుత్ స్మార్ట్ మీటర్ల పేరుతో అదానికి లాభం చేకూర్చేలా ఆంధ్రుల హక్కు విశాఖ ఉక్కు అయిన విశాఖ ఉక్కు ఫ్యాక్టరీని ప్రైవేట్ పరం చేసేలా రైల్వేలు పోర్టులను అదానీకే అప్పచెపుతూ దేశ సంపద మొత్తాన్ని దోసి గుజరాత్ వారైనా అధానీ అంబానీలకు అప్పచెపుతూ స్నే హ భక్తిని స్వామి భక్తిని చాటుతున్న మోడీని ఆయన విధానాలను వివరించడం జరుగుతుందని అందుకు కార్మిక వర్గం నిర్వహించాల్సిన పాత్రను కూడా వివరించడం జరుగుతుందని ఈ 105 సంవత్సరాల కాలంలో ఏ ఐటియుసి నిర్వహించిన పాత్రను కూడా వివరించడం కోసం నాయకులు హాజరవుతున్నారని ఈ సెమినార్ కు సభాధ్యక్షులుగా ఎన్ చంద్రశేఖర్ రెడ్డిజిల్లా అధ్యక్షులుముఖ్య అతిథులుగా ప్రధాన వక్త - డాక్టర్ వి జనార్దన్ డిపార్ట్మెంట్ ఆఫ్ సోషియాలజీ యూనివర్సిటీ ఆఫ్ హైదరాబాద్-శ్రీ రావులపల్లి రవీంద్రనాథ్ ఏ ఐ టి యు సి రాష్ట్ర అధ్యక్షులు పి..హరినాథ్ రెడ్డి జనరల్ మేనేజర్ విశాలాంధ్ర -కె. రాధాకృష్ణ ఏఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ డి రవి ఏఐటియుసి నగర ప్రధాన కార్యదర్శి ముఖ్య అతిథులుగా హాజరై ప్రసంగిస్తారనిఈ సెమినార్ కు తిరుపతి నగర ప్రముఖులు కార్మిక వర్గం మేధావులు ప్రజాసంఘాల నాయకులు పెద్ద ఎత్తున పాల్గొనాలని అలాగే 31వ తేదీన జిల్లా వ్యాప్తంగా ఏ ఐ టి యు సి ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని అన్ని సెంటర్లలో జెండాలు ఎగురవేసుకొని 11 గంటలకు జరిగే సెమినార్ కు పెద్ద ఎత్తున పాల్గొనాలి అని వారు పిలుపునిచ్చారు. ఇంకా ఈ కార్యక్రమంలో బండి చలపతి పద్మనాభ రెడ్డి రామ్ చంద్రయ్య ఏ ఐ టి యు సి నగర నాయకులు కే వై రాజా బాబు వెంకటేష్ సురేష్ ఉదయ్ కుమార్ ఆర్ వి రమేష్ మహేంద్ర రవి ప్రమీల శ్రీరాములు.

గ్రంథాలయాల అభివృద్ధికి ప్రత్యేక చర్యలు

- గ్రంథాలయాల సంస్థ డైరెక్టర్ మునస్వామి

విశాలాంధ్ర - రామకుప్పం : రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న గ్రంథాలయాలను అభివృద్ధి పరిచేందుకు అవసరమైతే ప్రత్యేక కమిటీలు ఏర్పాటు చేసి ప్రజలకు అందుబాటులోకి తెస్తామని రాష్ట్ర గ్రంథాలయ సంస్థ డైరెక్టర్ మాజీ జెడ్పిటిసి మునస్వామి పేర్కొన్నారు .మండల కేంద్రంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో బుధవారం ముఖ్య నేతలతో ఏర్పాటు చేసిన సమావేశం లో ఆయన మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న గ్రంథాలయాల అభివృద్ధికి రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, విద్యాశాఖా మంత్రి నారా లోకేష్‌ల ఆదేశాల మేరకు డిజిటల్ గ్రంథాలయాలుగా ఏర్పాటు చేయడం జరుగుతుందని అదేవిధంగా ప్రతి మండలంలో గ్రంథాలయా లు ఉండేవిధంగా ప్రత్యేక చర్యలు తీసుకుంటామని అదే విధంగా సొంత భవనాలు లేని గ్రంథాలయాలను గుర్తించి నూతన భవనాలు నిర్మించేందుకు తగిన చర్యలు తీసుకుంటామన్నారు. కార్యక్రమంలో మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు వెంకటరమణ మాజీ మండలాధ్యక్షులు ఆంజనేయ రెడ్డి, ఆనంద రెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ భార్గవి చిన్నికృష్ణ, నియోజకవర్గ రైతు సంఘం అధ్యక్షులు చలపతి, మాజీ సింగిల్ విండో చైర్మన్ సీతాపతి, రెస్కో వైస్ చైర్మన్ విశ్వనాథ్, గంట్లప్ప గౌడు, ఐ టీడీపీ మండల అధ్యక్షుడు సురేష్, ఆదిల్ బాషా, చాంద్ బాషా, మంజునాథ్, తదితరులు పాల్గొన్నారు.

వైభవంగా శ్రీ కపిలేశ్వరాలయంలో శ్రీ కాలభైరవస్వామివారి హోమం

విశాలాంధ్ర - తిరుపతి: తిరుపతిలోని శ్రీ కపిలేశ్వరస్వామివారి ఆలయంలో హోమ మహోత్సవాల్లో భాగంగా బుధవారం శ్రీ కాలభైరవస్వామివారి హోమం వైభవంగా జరిగింది.ఇందులో భాగంగా యాగశాలలో ఉదయం 9 నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు పూజ, అష్టభైరవ హోమం, మహాపూర్ణాహుతి, కలశ ఉద్వాసన, మహాశాంతి అబి, షేకం, కలశాభిషేకం, నివేదన, హారతి నిర్వహించారు.అక్టోబర్ 30 నుండి నవంబర్ 07 వరకు ఛండీహోమంఅక్టోబర్ 30 నుండి నవంబర్ 07 వరకు శ్రీ కపిలేశ్వర స్వామి ఆలయంలో 9 రోజుల పాటు జరుగనున్న శ్రీ కామాక్షి అమ్మవారి శ్రీ ఛండీ హోమానికి బుధవారం సాయంత్రం అంకురార్పణ జరుగనుంది. గృహస్తులు రూ.500/- చెల్లించి టికెట్ కొనుగోలు చేసి ఒక రోజు హోమంలో పాల్గొనవచ్చు. గృహస్తులకు ఒక ఉత్తరీ యం, ఒక రవికె, అన్నప్రసాదం అందజేస్తారు.ఈ కార్యక్రమంలో టిటిడి డిప్యూటీ ఈవో నాగరత్న, సూపరింటెండెంట్ చంద్రశేఖర్, ఇతర అధికారులు, విశేష సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

పిచ్చుక మీద బ్రహ్మాస్త్రం

- యాచకులను ఊరి నుంచి తరిమేసిన పోలీసులు

విశాలాంధ్ర - శ్రీకాళహస్తి: 'పిచ్చుక మీద బ్రహ్మాస్త్రం' అంటే ఇదేనేమో. యాచకుడు ఒకరు ముక్కంటి ఆలయం వద్ద ఓ భక్తురాలిని ఏదో అన్నాడని... యాచకులను మొత్తం పోలీసులు తరిమేశారు. ఈ ఘటన శ్రీకాళహస్తిలో బుధవారం జరిగింది. పోలీసుల నిర్ణయంపై భిన్న వాదనలు వినిపిస్తున్నాయి. ఇందుకు సంబంధించి వివరాలు పరిశీలిస్తే... శ్రీకాళహస్తీశ్వరస్వామి ఆలయ రెండవ ద్వారం వద్ద మంగళవారం ఓ యాచకునికి, భక్తురాలికి మధ్య వివాదం జరిగింది. ఈ ఘటన శ్రీకాళహస్తి ఒకటవ పట్టణ పోలీసుల దృష్టికి వెళ్లింది. దీంతో సీఐ ప్రకాశ్ వెంటనే స్పందించారు. వివాదానికి కారణమైన యాచకుని పోలీసు స్టేషనుకు పిలిపించాడు. అతనిని దండించాడు. అంతట ితో పోలీసులు మిన్నకుండి పోలేదు. ముక్కంటి ఆలయ పరిసరాల్లో ఉన్న యాచకులను అందరినీ పోలీసు స్టేషనుకు తీసుకు వచ్చారు. వారికి కౌన్సిలింగు ఇచ్చారు. అంతేగాకుం డా శ్రీకాళహస్తిలో ఉండకూడదని ఆదేశించారు. వారిని అందరినీ శ్రీకాళహస్తి రైల్వేస్టేషను వద్దకు ఆటోల్లో తీసుకెళ్లారు. రైళ్లలో వేరే ప్రదేశానికి పంపేశారు. పోలీసులు ఇలా చేయడాన్ని కొందరు సమర్థిస్తున్నారు. మరికొంతమంది విమర్శిస్తున్నారు. పొట్ట కూటి కోసం యాచన చేసుకునే వారిని ఇలా ఊరి నుంచి తరిమేయడం ఏమిటని వారు ప్రశ్నిస్తు న్నారు. వారు యాచన చేయకుండా ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయాలని వారు కోరుకుంటున్నారు.